www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం 24 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 28 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక



## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐ విచారణకు డిమాండ్

- అదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 23:**
కాళేశ్వరం అవినీతిపై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు, బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీలు ఒకటే స్టాండ్ పై ఉన్నాయని, ఈ విషయాన్ని వక్రీకరించి టిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు, ఇతర టిఆర్ఎస్ నేతలు తప్పుతో పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు శంకర్...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆశీర్వచనం అందించిన ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు. జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాలు.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 23:**

## భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

- తన జీవితాన్ని సిద్ధాంతానికే అంకితం చేసిన మహనీయుడు
- ఒకే దేశం-ఒకే జెండా-ఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత
- 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ
- ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ



**కరీంనగర్ వెలుతురు జూన్ 23:**
భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్థికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ



శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా మాతృమూర్తి తో కలిసి మొక్కను నాటిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్23( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది



జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,జూన్ 23( వెలుతురు):**
తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జూన్ 23( వెలుతురు):**
రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ



## బీసీ చేతివృత్తులకు చేయుత

- పర్యావరణ హితమైన చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్
- బోనాల ఉత్సవాల సందర్భంగా ఎగ్జిబిషన్
- బీసీ చేతివృత్తుల కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం
- హజరుకానున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాకారులు
- బీసీ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి
- పెద్ద ఎత్తున చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలి
- బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 23:**
తెలంగాణ ప్రభుత్వము బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25-06-2025 నుండి 29.06.2025 వరకు ఐదు (5)



## ఆబ్కారీశాఖ బదిలీలు అయ్యేదెన్నడో...??

- ఆశగా చూస్తున్న ఉద్యోగులు!
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు!
- జి.ఓ 143 పై కిరికిరీ పెట్టిన ఆర్థిక శాఖ!?



## ఏడాదిన్నర పాలనలో అనేక మంత్రివర్గ సమావేశాలు నిర్వహించారు ప్రజా సమస్యలపై చర్చించకుండా.. కబుర్లు చెప్పుకుంటున్నారు

- ప్రజా సమస్యలు పరిష్కరించకుండా.. తెలంగాణ ప్రజలను వంచిస్తున్నారు
- నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రజలకు ఇస్తామన్న హామిల అమలుపై నిర్ణయం తీసుకోలేదు
- బీసీలకు ఉద్యోగ, ఉపాధి రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్స్ పై రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది
- 42శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారో చెప్పకుండా దాటవేస్తుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి



- రైతు భరోసా ఒక సీజన్ ఇవ్వకపోగా.. మరొక్క సీజన్ నాలుగు ఎకరాల వరకే ఇచ్చారు
- ఈ సీజన్ నే చివరి రైతు భరోసా అని చర్చ నడుస్తోంది
- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఎందుకు దాటవేస్తున్నట్లు
- రాజీవ్ యువ వికాసం ఎందుకు పెండింగ్ లో పెట్టారు
- జూన్ 2న లక్ష లోపు యువ వికాసం ఇస్తామని హామీ ఇచ్చింది ప్రభుత్వం
- రాజీవ్ యువ వికాసం ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తుంది

## సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం


- ఏడాదిలోనే ఎన్నో విజయాలు సాధంచాం, • డీఎస్సీ ద్వారా 16,300 పోస్టులు భర్తీ • కేంద్ర సహకారంలో పలు పథకాల అమలు, • ఐదేళ్ల వైకాపా అప్పులకుప్ప చేసింది, • ఉద్యోగుల సహకారంతో స్వర్ణాంధ్ర సాధ్యమే,
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి లోకేశ్

**అమరావతి,జూన్ 23( వెలుతురు):**
సుపరిపాలనలో తొలిడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలనేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. వైకాపా హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని



## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం

- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన
- మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
- రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
- జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం
- సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు



**అమరావతి,జూన్23( వెలుతురు):**
డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన

## వైకాపా అరాచకాలను సహించేది లేదు

- గొంతులు కోస్తామంటే బెదిరిపోం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహిచం
- అధికారంలో ఉన్నా లేకున్నా వైకాపాది అరాచకమే
- రాష్ట్రం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ఏడాది పాలన
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**అమరావతి,జూన్23 ( వెలుతురు):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకుండావుండివుంటే ఎపి అధోగతి పాలయ్యేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే



(మొదటి పేజీ తరువాయి..)

## కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐ విచారణకు డిమాండ్

కాలేశ్వరం ప్రాజెక్టుపై ముమ్మాటికి అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రులు ప్రకటిస్తున్న లోతైన విచారణ జరగడంలేదని అన్నారు.. లక్షల కోట్ల అవినీతి జరిగిన కాలేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణ కోరితే టిఆర్ఎస్ నేతల అవినీతి బాగోతం అంతా బయటపడుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు పేర్కొన్నారు.. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ జ్యోతి రెడ్డి .కరుణాకర్ రెడ్డి. రఘుపతి. మయూర్ చంద్ర కృష్ణ యాదవ్ .రాజు. సన్నీ. బోమారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## బీసీ చేతివృత్తులకు చేయుత

రోజులు బి.సి. చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన మరియు అమ్మకం (Exhibition cum sale) నిర్వహిస్తున్నాం. టాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహము ప్రక్కన గల ప్రదేశములో ప్రతిష్టాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శనలో కుమ్మరులు వారు తయారుచేసిన మట్టిపాత్రలు, గౌడన్నలచే 'నీరా' స్టైల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసలవారి సామగ్రి అలాగే పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు అందుబాటులో ఉంటాయి. ఇది కాకుండా తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు మరియు ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయత్రం 09:30 గంటల వరకు ఉంటుంది. ప్రవేశము ఉచితము.

బీసీ చేతివృత్తుల వారి పర్యావరణ హితమైన ఉత్పత్తుల

ప్రదర్శనకు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి. ఈ ప్రదర్శనను తిలకించి వారికి నచ్చిన వస్తువులు, పర్యావరణ హితమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతివృత్తుల వారికి చేయూత ఇవ్వాలని, ఈ ప్రదర్శన విజయవంతము చేయాలని బి.సి. సంక్షేమ శాఖ తరపున మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు కోరడమైనది.ం

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్దిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ÷ూఖఆఅఒ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.?

## సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం



అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం అమరావతిలో సదస్సు నిర్వహించింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో వారు మీ దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు గత పాలకుల అహంకారం, అరాచకంతో 151 - 11 అయ్యిందని గుర్తుపెట్టుకోవాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర సాయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు. ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించాలని కోరారు. దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేరని చెప్పారు. అవకాశం ఉన్నంత వరకూ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలు చెల్లిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.'వైకాపా నేతలు ప్రజాసమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రశ్నిస్తే చాలు.. లాఠీ దెబ్బలు, అరెస్టులు, వేధింపులకు గురి చేసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు సుఖశాంతులతో ఉన్నారు. నియంత పాలన నుంచి ప్రజలకు నిజమైన స్వాతంత్య్రం వచ్చింది. ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఎక్కువ మొత్తంలో పింఛను ఇస్తున్నాం. తల్లికి వందనం పేరుతో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ఆర్థిక సాయం చేస్తున్నాం. తొలి ఏడాదిలోనే డీఎస్సీ ద్వారా 16,300 పోస్టులు భర్తీ చేస్తున్నాం అని అన్నారు. పేదలకు చేయూత ఇచ్చేందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ఏ రాష్ట్రానికి వెళ్లినా పీ-4 విధానాన్ని ప్రశంసిస్తున్నారు. పొగాకు, మిర్చి, మామిడి, కోకో రైతులను ఆదుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయలసీమకు అనేక పరిశ్రమలు వచ్చాయి. ఉత్తరాంధ్రకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలను తీసుకొచ్చాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ సర్కారు దూసుకుపోతోంది. వైకాపా హయాంలో రంగులు, ఫొటోల పిచ్చి మనం చూశాం. మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం అందిస్తున్నాం. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం అని లోకేశ్ తెలిపారు.మెరుగైన పాలనతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు.

## భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. సోమవారం రోజున శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాత్రుమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశం....

దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే...తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ

స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా "నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచివేస్తా"నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు.

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం.

370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బ్జీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

## ఆబ్కారీశాఖ బదిలీలు అయ్యేదెన్నడో...??

**హైదరాబాద్ వెలుతురు జూన్ 23:** తెలంగాణ రాష్ట్ర అబ్కారీ శాఖ, పర్యాటక, పురావస్తు మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు జూపల్లి. కృష్ణారావు గారితో సోమవారం రోజున సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ముఖ్యకార్యదర్శి ఎస్ఏఎమ్ రిజ్వి ఐఏఎస్ , ఆబ్కారీ శాఖ కమీషనర్ శ్రీ చెవ్వూరి. హరికిరణ్ ఐఏఎస్ గారితో మరియు శాఖలోని ఉద్యోగ సంఘాలతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ ఐఏఎస్ గారిని పిలిపించి గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆబ్కారీశాఖ బదిలీలు జిఓ. 143 ప్రకారం జరగడం లేదని దానిని వెంటనే పరిష్కరిస్తే మా శాఖ ఉద్యోగులకు బదిలీలు చేస్తామని కోరగా రెండు రోజుల్లో ఉత్తర్వులు వచ్చేలా చేస్తానని హామీ ఇప్పించడం జరిగింది. ఆబ్కారీశాఖ గజిటెడ్ అధికారుల సంఘం పక్షాన నేను గౌరవ మంత్రిగారిని ఉన్నత అధికారుల సమక్షంలో బదిలీలు వెంటనే చేపట్టాలని ఇంకా ఆలస్యం చేస్తే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగొచ్చని అలా జరిగితే బదిలీలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుపుతూ, గత ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాల కాల వ్యవధిలో ఖచ్చితంగా బదిలీలు జరిగేవని ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత 2017 జూలై లో సాధారణ బదిలీలు జరిగాయని ఆ తర్వాత 7 సంవత్సరాల వరకు ఎన్నిసార్లు ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేసినా కాలేదని గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా ఎన్నికల బదిలీలు చేశారని గుర్తుచేస్తూ ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే బదిలీలు ఎందువల్ల జాప్యం జరుగుతోందని దీనివల్ల ఉద్యోగులుగా మేము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సమస్యను సీనియర్ మంత్రివర్యులుగా మీరు వెంటనే పరిష్కరించాలని ఒక క్రమ పద్ధతిలో ప్రతి రెండు సంవత్సరాలకు బదిలీలు చేపట్టేలా అధికారికంగా ఉతర్యులు ఇవ్వాలని డిమాండు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చే శాఖలలో మా శాఖ రెండవ పెద్ద శాఖ మాదేనని, రాష్ట్ర విభజనకు ముందు 10 వేల కోట్ల రూపాయల ఆదాయంతో ఉన్న ఈ శాఖ 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి సుమారుగా 42 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చడం లో అహర్నిశలు కష్ట పడుతున్న మా శాఖలోని అందరూ ఉద్యోగుల కానిస్టేబుళ్లు నుండి అడిషనల్ కమిషనర్ వరకు నిర్విరామ నిరంతర కృషి ఫలితమే అని గుర్తు చేస్తూ మా సంక్షేమానికి ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి ఖర్చుచేస్తే మా శాఖ ఉద్యోగులమంతా మరింత పట్టుదలతో కృషిచేసి రాష్ట్ర ఖజానాకు లక్షలలో ఆదాయాన్ని తెస్తామని ఈ రకంగా మమ్మల్ని ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఈ శాఖలో పదోన్నతుల సమస్య కూడా తీవ్రంగా ఉన్నదని, ఈ శాఖలో పునర్విభజన జరిగి నేటికి ఐదు(5) సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కొంత అమలులోకి వచ్చి పదోన్నతులు జరిగాయి కానీ అందులో భాగమైన (14) కొత్త స్టేషన్లు ఏర్పాటు మాత్రం నిరంతరాయంగా వాయిదా పడుతూ రావడం ఈ శాఖలోని ఉద్యోగుల్లో తీవ్రమైన నిరాశ, నిస్పృహలు తార స్థాయికి చేరాయని ఈ కార్యక్రమం వెంటనే చేపట్టి మాకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రతి 3 నెలలకు లేదంటే 100 రోజులకు ఒకసారి ఇదేవిందంగా మా శాఖలోని అనేక అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిస్కారం చేయటానికి గౌరవ మంత్రిగారి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.ముఖ్యంగా బదిలీపై తక్షణమే మాకు మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. పై అన్నింటికీ గౌరవ మంత్రివర్యులు వెంటనే స్పందిస్తూ ఉన్నతాధికారుల సమక్షంలోనే బదిలీపై ఫైనాన్సు శాఖ నుండి ఉత్తర్వులు వెలువడిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికల ముందే బదిలీలు చేయిస్తానని, ఇకపై ప్రతి రెండు సంవత్సరాలకు బదిలీలు జరిగేలా ఆదేశాలు ఇస్తానని హామీ ఇస్తూ, ఇవి జరిగిన వెంటనే పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పదోన్నతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మణ్ గౌడ్ టీజీవో అబ్కారి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్, సి.ఐ లు సుర. కృష్ణ, శ్రావణ్ కుమార్, వై. శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, అంజన్ కుమార్ ఎస్. ఐ లు బి. వెంకన్న, జనార్దన్, సంధ్య, లలిత, శంకర్ మరియు రాష్ట్ర కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, కార్యదర్శి నాగరాజు, మల్లేష్ తదితరులు పాలోన్నారు. ఇంత గొప్పగా వేదికపై మా ఉద్యోగుల సమస్యలు విని వాటికి తక్షణమే పరిష్కారం చూపిన ఆబ్కారీశాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారికి, ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎమ్ రిజ్వి ఐఏఎస్ గారికి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ ఐఏఎస్ గారికి మరియు మా ఆబ్కారీశాఖ కమీషనర్ చెవ్వూరి. హరికిరణ్ ఐఏఎస్ గారికి రాష్ట్ర ఆబ్కారీశాఖ ఉద్యోగ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు. రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్‌వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆ తర్వాత రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో మాట్లాడారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ సమావేశం నిర్వహించారు.

## వైకాపా అరాచకాలను సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం' అని పవన్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పద్దారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు. సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం అన్నారు.



ఢిల్లీలో జూలై 1,2 వ తేదీల్లో జరిగే లాల్ దర్వాజ బోనాలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆహ్వానించిన ఆలయ కమిటీ

హైదరాబాద్ వెలుతురు జూన్ 23:

## డిప్యూటీ సీఎం పిఆర్ఓ ను పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



**యాదగిరిగుట్ట వెలుతురు జూన్ 23:**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్ట లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి పిఆర్వో (ప్రజాపక్షం జిల్లా స్టాపర్) దుడుక రామకృష్ణను సోమవారం ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ (KAKSG) ఫౌండేషన్ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్,కోట సురేష్ ,బండారి శ్రీను,భూక్యా రమేష్ నాయక్,ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాసరావు, జర్నలిస్టులు పి. నాగరాజు రెడ్డి, నీల కిరణ్, ఇంద్రసేనారెడ్డి మరియు బోరెడ్డి ఉపేందర్ రెడ్డి, పెండెం శ్రీనివాస్, రాసాల నరసింహ యాదవ్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

- నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
- నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్
- వాతావరణ విభాగం హెచ్చరిక

**హైదరాబాద్,జూన్ 23( వెలుతురు):**
హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

- చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్
- ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,జూన్ 23( వెలుతురు):**




మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.



## తొలిసారి ఇంటివాడైన బండి సంజయ్

- బ్యాంకు రుణంతో పాత ఇంటిని కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి
- ఆ చిన్న ఇల్లు విలువ రూ.98 లక్షలు...
- అందులో బ్యాంకు లోన్ రూ.85 లక్షలు
- సుధీర్ఘ రాజకీయాల్లో కొనసాగుతున్నా ఆస్తిపాస్తుల్లేని బండి సంజయ్
- రిజిస్ట్రేషన్ ఆఫీసుకు విచ్చేసిన కేంద్ర మంత్రి
- ఇప్పటికైనా ఇల్లు కొన్నారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు



**కరీంనగర్ వెలుతురు జూన్ 23:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారి ఓ ఇంటిని కొనుగోలు చేశారు. సుధీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న బండి సంజయ్ రెండు సార్లు కార్పొరేటర్ గా, రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఇంతకాలం తన అత్తమ్మ నివాసంలోనే ఉంటున్నారు. తన పేరిట ఒక్క ఆస్తి కూడా లేదు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయం పక్కనున్న రెండు గుంటల స్థలం కలిగిన పాత నివాసం అమ్మకానికి రావడంతో రూ.98 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన మొత్తంలో రూ.85 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రుణం తీసుకున్నదే. సంజయ్ సతీమణి అపర్ణ ఎస్ బీఐ ఆఫీసర్ కూడా కావడంతో బ్యాంకు లోన్ తో ఆ ఇంటిని కొనుగోలు చేయడం గమనార్హం. అందులో భాగంగా సోమవారం రోజున కరీంనగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఆ ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకున్నారు. మరోవైపు తొలిసారి చిన్న ఇంటిని కొనుగోలు చేసిన బండి సంజయ్.... ఎంపీ కార్యాలయానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆ ఇంటిని చూపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేయడం కన్పించింది. "ఒక్కసారి కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా గెలిస్తేనే వందల కోట్ల రూపాయలు ఆస్తులు కూడబెట్టుకోవడం చూస్తున్నాం. బినామీ పేర్లతో వేల కోట్ల ఆస్తులను దాచుకోవడం చూశాం. కానీ సుధీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతున్న మా సంజయన్న మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా సంపాదించుకోకుండా పార్టీకి, కార్యకర్తల కోసం ఖర్చు చేశారు. ఇన్నాళ్లకైనా ఓ ఇంటివాడైనందుకు సంతోషంగా ఉంది"అంటూ సంజయ్ అనుచరులు వ్యాఖ్యానించడం విశేషం.

## బనకచర్ల - కాళేశ్వరం: తెలంగాణ నీటి యుద్ధం - లాభాలు, నష్టాలు, నిర్లక్ష్యం

**కొట్లాడి తెచ్చుకున్న లో తెలంగాణలో మళ్లీ నీటి దోపిడీ**

**ఏలే పాలకుల తప్ప ప్రజలది తప్ప**

**ఆనాడు తెలంగాణ నీటి కోసం నిధుల కోసం నియామకాల కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల త్యాగాలకు విలువ లేదా**

**ఈ ప్రాజెక్టుని కేంద్రం ఎలా అనుమతిస్తుంది**

**ఆంధ్ర పాలకులకు తలవంచిన కేంద్రమా**

**తెలంగాణ వీరత్వాన్ని చూడబోతున్నారా**

**జై తెలంగాణ అనే నినాదం ఒకే అయితే ఆ నినాదం గొంతులో నుంచి వచ్చేది ఇంకో ఎత్తు**

**నీటి దోపిడిని సహించేది లేదు**

తెలంగాణ రాష్ట్రానికి నీరు అనేది కేవలం వ్యవసాయానికే పరిమితం కాదు, అది రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలను ప్రభావితం చేసే ఒక సంక్లిష్టమైన అంశం. ముఖ్యంగా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ (BCR) వివాదం, మరియు ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇప్పుడు పరిశీలిద్దాం.

### బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్:

రాయలసీమకు జీవనాడి, తెలంగాణకు ముప్పు?

### ప్రాజెక్టు పరిచయం:

బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తుంగభద్ర నదిపై ఉన్న ఒక కీలకమైన నీటి నియంత్రణ నిర్మాణం. ఇది ప్రధానంగా కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, కడప జిల్లాలకు కేసీ కెనాల్, ఎస్ఆర్‌బీసీల ద్వారా సాగునీరు, తాగునీరు అందించడానికి ఉద్దేశించబడింది.

### రాయలసీమకు న్యాయం:

దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతానికి బనకచర్ల ప్రాజెక్టు ఒక వరం. ఇది వేలాది ఎకరాలకు సాగునీరు అందించి వ్యవసాయ రంగాన్ని నిలబెడుతుంది. అలాగే, గ్రామాలకు, పట్టణాలకు తాగునీటి కొరతను తీర్చి, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తుంది. ఈ ప్రాజెక్టు రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నం.

### తెలంగాణకు అన్యాయం, ఆందోళనలు:

అయితే, బనకచర్ల ప్రాజెక్టు విస్తరణ ప్రయత్నాలు లేదా గోదావరి జలాలను బనకచర్లకు మళ్లించే ప్రతిపాదనలు (రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటివి) తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తాయని ఆ రాష్ట్ర ప్రభుత్వం, నీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### జల హక్కుల ఉల్లంఘన:

గోదావరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ (GWDT) కేటాయింపులను ఆంధ్రప్రదేశ్ ఉల్లంఘిస్తోందని తెలంగాణ వాదిస్తోంది. గోదావరి జలాలను దిగువకు మళ్లించడం వల్ల తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాకు భంగం వాటిల్లుతుందని అభ్యంతరం.

### వెనుకజలాల ముంపు ముప్పు:

కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ఎగువ ప్రాంతాలైన మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో వెనుకజలాల (బ్యాక్‌వాటర్) ముంపునకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### అనుమతుల్లేని నిర్మాణాలు:

ఆంధ్రప్రదేశ్ అనుమతులు లేకుండానే ప్రాజెక్టు విస్తరణ పనులు చేపడుతోందని తెలంగాణ తీవ్ర ఆరోపణలు చేసింది. దీనిపై గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (GRMB), కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదులు దాఖలయ్యాయి.

### కాళేశ్వరం ప్రాజెక్టు:

తెలంగాణకు వరం, భారమా?
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (KLIP) ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాల్లో ఒకటి. ఇది గోదావరి జలాలను తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు తరలించి, సాగునీరు, తాగునీటి అవసరాలు తీర్చడం దీని ప్రధాన లక్ష్యం.

### లాభాలు - తెలంగాణకు వరం:

### సాగునీటి విస్తరణ:

దాదాపు 20 లక్షల ఎకరాలకు పైగా కొత్తగా సాగునీరు, అలాగే ఉన్న లక్షలాది ఎకరాలకు స్థిరీకరణ అందిస్తుంది. ఇది తెలంగాణ వ్యవసాయ రంగానికి జీవనాడి.

### తాగునీరు (మిషన్ భగీరథ):

కాళేశ్వరం ద్వారా వచ్చే నీటిని "మిషన్ భగీరథ" పథకంలో భాగంగా గ్రామాలకు, పట్టణాలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో వినియోగిస్తున్నారు.

### పారిశ్రామిక, భూగర్భ జలాల పెంపు:

పారిశ్రామిక అవసరాలకు నీటిని అందిస్తుంది. ప్రాజెక్టులో భాగంగా నింపిన చెరువులు, కుంటల వల్ల భూగర్భ జలమట్టాలు పెరుగుతున్నాయి.

### ఆర్థిక అభివృద్ధి:

వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరింది. మత్స్య సంపద, పర్యాటకానికి కూడా అవకాశాలు మెరుగుపడ్డాయి.

### నష్టాలు / ఆందోళనలు - తెలంగాణకు భారం?:

### అధిక వ్యయం:

ప్రాజెక్టు నిర్మాణ వ్యయం దాదాపు రూ. 1 లక్ష కోట్లు దాటడం రాష్ట్ర ఖజానాపై భారీ భారాన్ని మోపింది. ఇది రాష్ట్ర అప్పులను గణనీయంగా పెంచింది.

### అధిక నిర్వహణ వ్యయం:

ఎత్తిపోతల పథకం కావడంతో, భారీ మొత్తంలో విద్యుత్ వినియోగం జరుగుతుంది. దీని వార్షిక నిర్వహణ వ్యయం వేల కోట్లలో ఉండటం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక సవాలు.

### నిర్వాసితుల సమస్యలు:

ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున భూములను సేకరించాల్సి రావడంతో వేలాది మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. పునరావాసం, పరిహారం విషయంలో జాప్యం, లోపాలపై విమర్శలున్నాయి.

### పర్యావరణ ప్రభావం:

భారీ ఎత్తున అటవీ, వ్యవసాయ భూములు ముంపునకు గురికావడం వల్ల జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావం పడింది.

### సాంకేతిక వైఫల్యాలు:

ఇటీవల, భారీ వరదల కారణంగా ప్రాజెక్టులోని మేడిగడ్డ పంపుహౌస్ ముంపునకు గురైంది. ఇది ప్రాజెక్టు డిజైన్, నిర్మాణ నాణ్యతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తింది.

### అనుమతుల వివాదాలు:

ప్రాజెక్టుకు కొన్ని పర్యావరణ అనుమతులు ఆలస్యంగా వచ్చాయని, కొన్నింటిని అనుమతులు లేకుండానే ప్రారంభించారని ఆరోపణలున్నాయి.

### ప్రభుత్వాల నిర్లక్ష్యం ఎందుకు?

బనకచర్ల వివాదం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ సవాళ్లు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మధ్య నిరంతరం చర్చకు దారితీస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడంలో జాప్యం లేదా నిర్లక్ష్యానికి పలు కారణాలున్నాయి

### రాజకీయ కారణాలు:

నీటి ప్రాజెక్టులు రెండు రాష్ట్రాలకు కీలకమైన రాజకీయ అంశాలుగా మారాయి. ఎన్నికల లబ్ధి కోసం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం జరుగుతుంది.

### కేంద్రం పాత్ర:

నీటి వివాదాలను పరిష్కరించడంలో GRMB, కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలి. కానీ కొన్నిసార్లు కేంద్రం జోక్యం చేసుకోవడంలో జాప్యం లేదా పక్షపాతం ఆరోపణలు వస్తాయి.

### తెలంగాణకు నష్టం ఎందుకు?

తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

### దీనికి ప్రధాన కారణాలు:

### కృష్ణా బేసిన్‌పై ప్రభావం:

బనకచర్ల ప్రాజెక్టు గోదావరి నది నుంచి నీటిని కృష్ణా బేసిన్ మీదుగా మళ్లిస్తుంది. దీనివల్ల కృష్ణా నదిపై ఆధారపడిన తెలంగాణలోని రైతులకు శాశ్వత నష్టం జరుగుతుందని తెలంగాణ ఆందోళన చెందుతోంది. ఇప్పటికే కృష్ణా నది జలాల పంపకంపై రెండు రాష్ట్రాల మధ్య వివాదాలున్నాయి. ఈ ప్రాజెక్టు కృష్ణా నదిలో తెలంగాణ వాటాను మరింత తగ్గిస్తుందని భయం.

### అనుమతులు లేకపోవడం:

తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం (CWC) నుండి సరైన అనుమతులు లేవని ఆరోపిస్తోంది. అనుమతులు లేకుండా ప్రాజెక్టు పనులు మొదలుపెట్టడం వల్ల తమ హక్కులు క్షీణిస్తాయని తెలంగాణ వాదిస్తోంది. ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు తమకు తెలియకుండానే పనులు జరుగుతున్నాయని కూడా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

### నీటి దోపిడీ ఆరోపణలు:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటానికి ప్రధాన కారణాలలో నీటి దోపిడీ ఒకటి. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మళ్లీ నీటి దోపిడీ జరుగుతుందని తెలంగాణ ప్రజలు, నాయకులు భావిస్తున్నారు. గోదావరి డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని తరలించాలనుకోవడం వల్ల గోదావరి డెల్టా స్కీంపై, అలాగే తెలంగాణ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
కేంద్రం ఈ నష్టాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేకపోతుంది?
కేంద్ర ప్రభుత్వం ఈ వివాదాన్ని పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంది. అయితే, కొన్ని కారణాల వల్ల కేంద్రం తెలంగాణ ఆందోళనలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు,

### రాజకీయ సమీకరణాలు:

కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి రాష్ట్రాలతో రాజకీయ సమీకరణాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న కూటమిలో భాగమైనందున, వారి ప్రతిపాదనలకు ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది.

### సాంకేతిక పరిశీలన:

కేంద్ర జల సంఘం (CWC) వంటి సంస్థలు ప్రాజెక్టుల సాంకేతిక, పర్యావరణ అంశాలను పరిశీలిస్తాయి. ఒకవేళ ఏపీ ప్రభుత్వం సమర్పించిన నివేదికలు సాంకేతికంగా సరిగ్గా ఉన్నాయని భావిస్తే, అనుమతులు ఇచ్చే అవకాశం ఉంటుంది. అయితే, తెలంగాణ అభ్యంతరాలను కూడా వీరు పరిగణనలోకి తీసుకోవాలి.

### అదనపు జలాల వినియోగం వాదన:

ఏపీ ప్రభుత్వం గోదావరిలో వృధాగా సముద్రంలోకి పోయే వరద జలాలను వినియోగిస్తున్నామని వాదిస్తోంది. దీనివల్ల ఎవరికీ నష్టం లేదని, ఇది జాతీయ నీటి వనరుల సద్వినియోగమేనని చెబుతోంది. ఈ వాదన కేంద్రంపై కొంత ప్రభావం చూపవచ్చు.

### బోర్డుల పనితీరు:

గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (GRMB) వంటి నదీ యాజమాన్య బోర్డులు ఈ వివాదంలో కీలక పాత్ర పోషించాలి. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఈ బోర్డులు తమ విధులు సరిగా నిర్వర్తించడం లేదని, ఏపీకి వత్తాసు పలుకుతున్నాయని ఆరోపిస్తోంది.
తెలంగాణ ఈ ప్రాజెక్టును ఆపడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేస్తున్నారు. ఈ వివాదం పరిష్కారానికి కేంద్రం రెండు రాష్ట్రాల ప్రయోజనాలను సమతుల్యం చేసుకుంటూ, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. లేదంటే, తెలంగాణ ఉద్యమం ద్వారా సాధించుకున్న నీటి హక్కులకు మళ్లీ భంగం వాటిల్లవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది.

### అధికార పక్ష మార్పులు:

తెలంగాణలో ఇటీవల ప్రభుత్వం మారిన నేపథ్యంలో, గత ప్రాజెక్టులపై విమర్శలు, కొత్త ప్రాధాన్యతలు తెరపైకి వస్తున్నాయి.

### న్యాయపరమైన చిక్కులు:

ఈ వివాదాలు సుప్రీంకోర్టు సహా వివిధ న్యాయస్థానాల్లో ఉన్నాయి. న్యాయ ప్రక్రియలు దీర్ఘకాలం పట్టడం వల్ల పరిష్కారం ఆలస్యం అవుతుంది.

### నిధులు, సాంకేతిక సవాళ్లు:

ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల లభ్యత, సాంకేతిక సమస్యలు, నిర్వహణ సవాళ్లు కూడా పరిష్కారాన్ని జాప్యం చేస్తున్నాయి.
బనకచర్ల, కాళేశ్వరం – ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. నీటి వనరుల పంపిణీపై సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనడం, ప్రాజెక్టుల దీర్ఘకాలిక మనుగడ, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అత్యవసరం. రాజకీయాలకు అతీతంగా, రెండు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంతో కలిసి పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. లేకపోతే, ఈ నీటి వివాదాలు భవిష్యత్తులో మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది.
ఇకనైనా కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలను రెండు కన్నులాగా చూస్తే తెలంగాణ ప్రజలు సస్యశ్యామలంగా ఉంటారు....



మీ
అంబటి తిరుపతి గౌడ్ కాకతీయ
విశ్వవిద్యాలయం BA MA MCJ .
9949055604

# సంపాదకీయం..

## చమురు కష్టాలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యూచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్‌ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపునులు హెచ్చరిస్తున్నాయి.

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు

- ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు
- ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం





**వాషింగ్టన్,జూన్ 23( వెలుతురు):**

ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు. రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్దానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఇక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు. జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

# ఇజ్రాయిల్‌లో రష్యన్‌ల జనాభా ఎక్కువ

- అందుకే ఇరాన్‌కు మద్దతు ఇవ్వండ లేదు
- రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన




**మాస్కో,జూన్23( వెలుతురు):**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ పై దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా కూడా రణరంగంలోకి దిగింది. టెహ్రాన్‌లో మెరుపుదాడులు చేసింది. ఇంత జరుగుతున్నా.. ఇరాన్‌కు సుదీర్ఘకాలంగా మిత్రదేశ మైన రష్యా సాయం చేసేందుకు ముందుకురాక పోవడంపై ఆశ్చర్యం నెలకొంది. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. ఈ యుద్ధంలో తాము తటస్థంగా ఎందుకు ఉంటున్నా మో వివరించారు. 'ఒకప్పటి సోవియట్ యూనియన్, ఇప్పటి రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన దాదాపు 20లక్షల మంది ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. మా దృష్టిలో ఇప్పుడది దాదాపు రష్యన్ మాట్లాడే దేశమే. దానిని పరిగణనలోకి తీసుకునే ఈ ఉద్రిక్తతల్లో మేం తటస్థంగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌లో పుతిన్ వెల్లడించారు. మిత్ర దేశాలపై రష్యా నిజాయతీని కొంత మంది విమర్శిస్తున్నారని, వారంతా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారేనని పుతిన్ మండిపడ్డారు. అరబ్ దేశాలతో తమకు సుదీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్‌లో రష్యా అబ్జర్వర్‌గా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌కు అణ్వాయుధాలపై రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వదేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశానికి అణ్వాయుధాలను సరఫరా చేసేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అయితే, వాటి పేర్లను మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమైన వేళ.. తటస్థంగా ఉంటామంటూ పుతిన్ వివరణ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

- 15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు

**టెలీఅవివ్,జూన్23( వెలుతురు):**



ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్లు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

# అహ్మదాబాద్ ఘటనతో తేరుకున్న ప్రభుత్వం

- విమానయాన ప్రయాణరంగపై సమగ్ర ఆడిట్
- అన్ని శాఖల్లో సమగ్రంగా ఆడిటింగ్ విధానం అమలు



**న్యూఢిల్లీ,జూన్ 23( వెలుతురు):**

అహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటన తరవాత కేంద్రం అప్రమత్తం అయ్యింది. అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. విమాన ప్రయాణపై ప్రజల్లో భయాందోళనలు తొలగించడంతో పాటు, ప్రమాదాల నివారణకు కఠిన చర్యలకు ఉపక్రమించింది. భారతదేశంలో వాయు రవాణా వ్యవస్థను సమగ్రంగా అంచనా వేసేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ అవియేషన్ కొత్తగా స్పెషల్ ఆడిట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కొత్త ఆడిట్ విధానంతో వాయు రవాణా రంగం అన్ని శాఖలను సమగ్రంగా పరిశీలించనుంది. దీంతోపాటు ఇలాంటి ఆడిట్‌లు కేవలం విమానాలు నడపగలిగే పనితీరును మాత్రమే కాకుండా, విమానాశ్రయాల మెయింటనెన్స్, శిక్షణ సంస్థలు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీల పనితీరును కూడా చెక్ చేయనున్నాయి. ప్రస్తుతం భారతదేశంలోని వాయు రవాణా పరిశ్రమలో భద్రతా పరిశీలనలు ఎక్కువగా విభాగాల మధ్య బిడ్ పద్ధతుల్లో జరుగుతాయి. ఆఉఅం వివిధ విభాగాల నుంచి చేసిన పర్యవేక్షణలు మాత్రమే చేసేవిగా ఉంటాయి. ఉదాహరణకు ఎయిర్ లైన్స్ విషయంలో భద్రతా తనిఖీలు, విమానాశ్రయాలలోని భద్రత, విమానాల లోడ్ ఆపరేషన్స్ మొదలైనవి ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఈ విధానంలో ప్రతీ అంశం కూడా ఒక్కో విభాగం కింద చేసేవిగా ఉంటాయి. ఈ కొత్త స్పెషల్ ఆడిట్ విధానం ఆయా విభాగాలను విడివిడిగా చూసే బదులు, వాటిని సమగ్రంగా చూసే కార్యక్రమాన్ని రూపొందించింది. ఇటీవల అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం ఆకస్మికంగా క్రాష్ అయ్యింది. ఈ ఘటన తర్వాత భద్రతా వ్యవస్థలో కొన్ని లోపాలు, మార్పుల అవసరాన్ని ప్రస్తావించింది. దీంతో, ఆఉఅం ఈ కొత్త ఆడిట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ప్రకారం ప్రత్యేక మల్టీడిసిప్లినరీ జట్లు ఏకతాటిపై పనిచేస్తాయి. ఈ జట్లలో ఆఉఅం నుంచి వివిధ విభాగాల అధికారులు ఉంటారు. ఉదాహరణకు ÷÷-లట్ స్టాండర్డ్స్, ఎయిర్ సేఫ్టీ, ఎయిర్ వర్ధనెస్, ఎరోడ్రోమ్ స్టాండర్డ్స్, ఎయిర్ నావిగేషన్ వంటి విభాగాలు ఉంటాయి. అవసరమైతే, బయటి నిపుణుల సహాయం కూడా తీసుకుంటారు. భద్రతా నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు ఉండే ఆపరేషన్ల భద్రతా నిర్వహణ విధానాలను పరిక్షించడం జరుగుతుంది. ఆపరేషనల్ ప్రాక్టీసెస్ స్థితి ద్వారా ఆపరేషన్ల సరళతను, పరిశ్రమలలో అనుసరించే పద్ధతులు, వాటి సమర్థతను పరిశీలించడం చ ఏస్తారు. అన్ని పరిరక్షణలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటాయి. ఈ ఆడిట్లు వివిధ విధానాలను పాటిస్తాయి. వాటిలో ఒక్కో సైట్ లో తనిఖీలు, డాక్యుమెంట్ సమీక్షలు, ఉద్యోగులతో ఇంటర్వ్యూ, భద్రతా డేటా విశ్లేషణ, శిక్షణ రికార్డుల పరిశీలన మొదలైన వాటిని పరిగణలోకి తీసుకుంటారు. ఈ ప్రత్యేక ఆడిట్లు సాధారణ సంవత్సర పర్యవేక్షణ ధోరణుల కన్నా మరింత ప్రగతిశీలంగా ఉంటాయి. విమానాలు, విమానాశ్రయాలు మాత్రమే కాకుండా, మెంటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ సేవలు, శిక్షణ అకాడమీలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, సరఫరా వంటి విభాగాలన్నింటినీ సమగ్రంగా ఆడిట్ చేస్తాయి. ఈ ఆడిట్లు సాధారణంగా వార్షిక పర్యవేక్షణ లేదా ఆపరేషన్ తర్వాత సమీక్ష మాదిరిగా ఉంటాయి. కానీ కొన్ని ఘటనలు, ఉల్లంఘనలు లేదా ఎఅంక్ష (ఇంటర్నేషనల్ సివిల్ అవియేషన్ ఆర్గనైజేషన్) దృష్టిలోకి వచ్చిన అంశాల ఆధారంగా అనుకోని సమయంలో కూడా ఆడిట్‌లు నిర్వహించే అవకాశం ఉంది.

## వెలిజాల వెంకటేష్ కు 'సేవా ఐకాన్ అవార్డు' ప్రదానం...

- అభినందనలు తెలిపిన స్థానిక నాయకులు, గ్రామస్తులు



**వెలుతురు,చారకొండ జూన్ 23 :**

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మం డలంలోని జేపల్లి గ్రామానికి చెందిన మా జీ వార్డు సభ్యులు, వెలిజాల వెంకటేష్ కు సేవా ఐకాన్ అవార్డు లభించింది. ఆయన సమాజీక సేవా కార్యక్రమాల్లో పాల్గొన డమే గాక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి, కరోనా సమయంలో తనవంతుగా గ్రామ ప్రజలకు అందించిన విశేష సేవలకు గాను అవార్డు పొందారు. విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైద్రాబాద్ లోని త్యా గరాయగానసభలో జరిగిన కార్యక్రమం లో ప్రముఖ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందు కున్నారు. తాను చేసిన అనేక సమాజ సేవలకు గాను గుర్తించి అవార్డు రావడం తో మరింత బాధ్యత పెరిగిందని అన్నా రు. ఈ సందర్భంగా నిర్వాహకులు రంజిత్ కు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామస్తులు వెంకటేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీని నటుడు రాజేంద్ర, విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధుసూదన్, సంస్థ నిర్వాహకులు మాదల నా గూరు, రంజిత్, బీజేపీ నాయకులు ఎన్ బిక్కునాథ్ నాయక్, ప్రముఖ సీని నిర్మాత డిఎస్ రెడ్డి, కళాపోష కులు కె.శ్రీనివాస్, సినీ డైరెక్టర్ సమీ ర్, కళాపోషకులు వీరభోగ వసంత రాయలు, చందు ఆంజనేయులు, కటకం భాస్కర్ గుప్తా,గుర్రపు విజ య కుమార్, హీరో కిరణ్, తురగా సూర్యారావు, డాక్టర్ కాకుమాను జ్యోతి,వాణి శిలిని,అమృత దొంగ్రీ ఆర్టిస్ట్, ఉమా సురేపల్లి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులతో మరింత బాధ్యత


- ప్రముఖ నటుడు బాబు మోహన్



**వెలుతురు, హైదరాబాద్ జూన్ 23 :**

పురస్కారాలు, సత్కారాలు బా ధ్యతల్ని పెంచడంతో పాటు నూత నోత్తేజాన్ని కలిగిస్థాయని ప్రముఖ నటుడు బాబు మోహన్ అన్నారు. విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి త్యాగరాయగానసభలో వివిధ రం గాల ప్రముఖులకు అవార్డుల ప్రదా నోత్సవం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృ తిక ప్రద ర్శనలతో అలరించారు. అనంతరం జరిగిన సభా కార్య క్రమానికి బాబు మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రముఖ సామా జిక సేవ కులు వెలిజాల వెంకటేష్ కు సేవా ఐకాన్ అవార్డు, జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీ. ఎస్. గోపాల్ రెడ్డికి సేవా ఐకాన్ అవార్డు, ఇన్ స్టా గ్రామ్ సెలబ్రిటీ బరిగేల కా వ్య, మల్లేశ్వరికి యోగ ఐకాన్ అవా ర్డు, అమృత కి ఫిలిం ఐకాన్ అవా ర్డు, డేవిడ్ ఫ్రాన్సి స్ కి స్పోర్ట్స్ ఐకాన్ అవా ర్డు.. వివిధ రంగాల ప్రముఖు లను పుర స్కారాలతో సత్కరించి ప్రసంగించారు. ఆపదలో ఉన్న మనిషిని ఆదుకున్నప్పుడు కలిగే ఆత్మసం తృప్తి కోట్లు సంపాదిం చినా ఉండదని అన్నారు. పురస్కారాలు, అవార్డు అందుకున్నాం కదా జీవితంలో ఎంతో సాధించామనే భావనతో కాకుండా మరిన్ని ఉన్నత శిఖ రాలను అదిరోహించే ప్రయ త్నం చేయాలని సూచించారు. ప్ర పంచ సంగీత, యోగ, స్పోర్ట్స్ దినో త్సవా లను పురస్కరించుకొని వివి ధ రంగాల్లోని ప్రముఖులను గుర్తిం చి పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని సంస్థ నిర్వా హకుడు రంజిత్ ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సీని నటుడు రాజేంద్ర, విశ్రాంత న్యాయ మూర్తి బూర్గు ల మధుసూదన్, సంస్థ నిర్వాహకులు మాదల నాగూరు, రంజిత్, బీజేపీ నాయ కులు ఎన్ బిక్కునాథ్ నాయక్, ప్రముఖ సీని నిర్మాత డిఎస్ రెడ్డి, కళాపోషకులు కె.శ్రీనివాస్, సినీ డైరెక్టర్ సమీర్, కళాపో షకులు వీరభోగ వసంత రాయలు, చం దు ఆంజనేయులు, కటకం భాస్కర్ గుప్తా,గుర్రపు విజ య కుమార్, హీరో కిరణ్, తురగా సూర్యారావు, డాక్టర్ కాకుమాను జ్యోతి,వాణి శిలిని,అమృత దొంగ్రీ ఆర్టిస్ట్, ఉమా సురేపల్లి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలోని ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు...



**కూకట్ పల్లి జూన్ 23 వెలుతురు:**

అమెరికా, న్యూజెర్సీ, విలింగ్ బోరో లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో నూతన ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ మహత్తరమైన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. సేవా కాలం, తీర్థ గోష్టి అనంతరం శతపథిష్ఠి యజ్ఞం వైభవంగా నిర్వహించారు. చిన్నజీయర్ స్వామిజీ నేతృత్వంలో దివ్యప్రబంధం, భజనలు, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించబడింది. 108 దివ్య దేశాలను స్మరించుకుంటూ యజ్ఞం కొనసాగిందనీ ఈ సందర్భంగా దక్షిణ న్యూజెర్సీలో విశిష్టాద్వైత సంప్రదాయానికి బలమైన స్థాపన ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

## కూకట్ పల్లి బీజేపీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు...

**కూకట్ పల్లి జూన్ 23 వెలుతురు:**



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, భరతమాత ముద్దుబిడ్డ, దేశభక్తి స్ఫూర్తిని నింపిన మహానేత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి వేడుకలు సోమవారం కూకట్ పల్లి బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు, అర్ధనపల్లి సూర్యారావు తోపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరై డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ "దేశానికి ఏకత్వం, సమాఖ్య పటుత్వం అవసరం అనే నినాదంతో ప్రత్యేక హోదా వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వారి త్యాగం వల్లే నేడు దేశం ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానితో కొనసాగుతోందన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త ధ్యేయంగా చేసుకోవాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.పాపరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురు పల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జి రమేష్, ఏ.భూపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు కట్టా శంకర్ రెడ్డి, దిలీప్, దుర్గాప్రసాదరావు, సంతోష్ గుప్తా, ప్రశాంత్ రావు, రామకృష్ణ,రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లాలో డయేరియా పై ప్రత్యేక ఫోకస్ పెట్టండి

- అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలాలు, వసతిగృహాలు అలాగే కళాశాలల వివరాలు వైద్యశాఖ అందించాలి
- గత సంవత్సరం జరిగిన రెండు ప్రాంతాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి
- అనుబంధ శాఖల అధికారులతో కలిసి డయేరియా క్యాంపులు నిర్వహించాలి
- అన్ని ప్రభుత్వ వైద్యశాలలో డయేరియా మందులతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




**హైదరాబాద్ వెలుతురు జూన్ 23:**

వర్షాకాలం నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో డయేరియా పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి డాక్టర్లతోపాటు అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా క్యాంపెయిన్ పై ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ 2014 నుండి అమలు చేస్తున్న ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (IDCF) ను 2024 నుండి "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" గా పునర్నామకరణ చేసి, ప్రతి సంవత్సరం జూన్ 16 నుండి జూలై 31 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో "డయేరియా కి రోక్‌థామ్, శుభ్రత, ORS తో జాగ్రత్తగా ఉండు" అనే థీమ్‌తో స్టాప్ డయేరియా క్యాంపెయిన్-2025ను జిల్లా అంతట చేపట్టాలని గతంలో డయేరియా వచ్చిన చోట కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె వైద్యాధికారులకు సూచించారు. జాతీయ ఆరోగ్య విధానంలో ప్రధాన లక్ష్యం 5 సంవత్సరాల లోపు పిల్లల మృతిశాతం తగ్గించడమేనని అన్నారు. జిల్లాలో డయేరియా కారణంగా జరిగే మరణాలు ఇకపై ఒక్కటి కూడా ఉండకూడదని జిల్లా అంతట అనుబంధ శాఖల అధికారులతో వైద్యాధికారులు చేపట్టాలని ఆదేశించారు. డయేరియా వల్ల శరీర ద్రవాలు కోల్పోవడం, నీరసం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఏర్పడి మరణానికి దారి తీసే ప్రమాదం ఉందని, ఇది పూర్తిగా నివారించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అందించే ORS మరియు జింక్ టాబ్లెట్లను అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీలలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా విద్యా అధికారి అలాగే సంక్షేమ శాఖల అధికారులు నిర్వహించే క్యాంపెయిన్ లో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. GHMC ద్వారా పరిశుభ్రత, మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా నాణ్యమైన తాగునీటి సరఫరా, ట్యాంకుల శుభ్రత, నీటి పరీక్షలు, డిజిన్‌ఫెక్షన్ లాంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "పాఠశాలలు, హాస్టల్స్‌లో పరిశు భ్రత, నీటి కాలుష్యం సంబంధించి ఎలాంటి లోపాలు కనిపించకూడదని, ఫుడ్ పాయిజనింగ్, డయేరియా ఘటనలు జరగకూడదని సూచించారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు క్లీన్ డ్రింకింగ్ వాటర్, చేతులు కడుకుట వంటి శుభ్రతా విషయాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, పోస్టర్ల ద్వారా ప్రచారం, పాఠశాలల కార్యక్రమాలు, బస్తీలలో, నాళాల పక్కన నివసించే ప్రజల మధ్య స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని సూచించారు ముఖ్యంగా జీరో డెత్ కాకుండా జిల్లాలో డయేరియా నిర్మూలన లక్ష్యంగా ప్రతిఒక్క శాఖ సమిష్టిగా కలసి పని చేయాలనీ కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, జిల్లా విద్యా అధికారి రోహిణి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీస్, మహిళా , శిశు సంక్షేమ శాఖల అధికారులు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామా ప్రసాద్ కు ఘనమైన నివాళి అర్పిస్తూ చెట్లు నాటిన బిజెపి నాయకులు

**తూర్కయంజాల్ వెలుతురు జూన్ 23:**



డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా యంజాల్ మున్సిపాలిటీలో గల పోచమ్మ గుడి ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్ ఆధ్వర్యంలో చెట్లు నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సోమవారం రోజున మున్సిపాలిటీలో అన్ని గ్రామాలలో మరియు చెట్లు నాటే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ పటిష్టంగా చేపట్టింది భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఒకరైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించే క్రమంలో చెట్లునాటే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమశిక్షణ కమిటీ సభ్యులు శ్రీ బోసు పల్లి ప్రతాప్ గారు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం యంజాల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు తూళ్ళ నరసింహా గౌడ్ పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహారెడ్డి మైలారం బాబు విశాల్ గౌడ్నందగిరి సురేష్ గౌడ్ గుండ కృష్ణ కంతి దర్శన్ మరియన్న గుడ్ల దయాకర్ జంపాల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

మండలం అన్ని గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు



**యాచారం వెలుతురు జూన్ 23:**

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను పురస్కరించుకొని యాచారం మండలం బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం మండలం అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈరోజు మొక్కలు నాటిన ప్రతి ఒక్క గ్రామ బిజెపి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు మండల అధ్యక్షులు విజయ్ నాయక్ ధన్యవాదములు తెలియచేశారు, యాచారం మండల కేంద్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి మొత్తం ఒకటే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఓకే చట్టం ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తో పోరాటం చేసి తనకు తనుగా బలిదానం చేసుకున్నాడు అని సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ ఇంత పెద్ద ఎత్తున ప్రజాదరణ పొంది మూడు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది అంటే అది అయినా పుణ్యంమే అని అన్నారు ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాలనీ అన్నారు ఇట్టి కార్యక్రమం లో బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు నాగిని యాదయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆంబోజి జగదీశ్ యాదవ్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే బీరప్ప, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నీలం రమేష్,బిజెపి సీనియర్ నాయకులు నారిమల్లా రమేష్, నందివనపర్తి మాజు వార్డ్ మెంబెర్ కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, జపాలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

# పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

- రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
- హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
- 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి

**నిజామాబాద్,జూన్23( వెలుతురు):**



బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 23:**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని,స్థానిక ఎన్నికల ముందు బీసీ రిజర్వేషన్ల పెంపు ఖచ్చితంగా అమలు కావాల్సిందేనని లింగంగౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుని వెళ్లి బీసీ రిజర్వేషన్ల పెంపుకు కేంద్రంపై ఒత్తిడిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు పాలకూరి కిరణ్,బీసి యువజన సంఘం నాయకులు నాగరాజు గౌడ్,బిసి విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇంద్రం రజక,బండిగారి భరత్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి..

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి జూన్ 23 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో, పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టపోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు ను మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

- బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 23 :**



నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. దేశానికి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి రాజు సాయిలు శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు...

https://epaper.velthuru.com

నల్గొండ

# వెలుతురు

## టి ఎస్ ఆర్టీసి స్టాఫ్ , వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి గా బత్తుల సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జూన్ 23 :**



ఈనెల 21,22 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగిన టి ఎస్ ఆర్టీసి స్టాఫ్ , వర్కర్స్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన సుధాకర్ ఆర్టీసీలో కార్మిక నాయకుడిగా అంచలంచె లుగా ఎదిగారు. యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించారు.. 2016లో జరిగిన సొసైటీ ఎన్నికల్లో కోపరేటివ్ సొసైటీకి డైరెక్టర్ గాఎన్నికయ్యారు..2019నుండి ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతిస్తలేరని, ప్రభుత్వాలు మారిన పాలకుల విధానంలో తేడా లేదని అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నా యని కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిస్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## వర్షాల కోసం చిన్న ముప్పారంలో కప్పతల్లి ఆట..

**ఇనుగుర్తి, వెలుతురు జూన్ 23:**



నిండు వేసవిలో వర్షం కురిసి వర్షాకాలంలో ముఖం చాటు వేయడంతో రైతన్నలు వేసిన విత్తనాలు మొలకలు వాడిపోతున్నాయి. దీంతో కర్షకులు వానల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. వానల్లు కురవాలి వాన దేవుడా.. అంటూ మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామం లో గ్రామస్తులు చిన్నపిల్లలచే కప్పతల్లి ఆట ఆడడానికి ప్రోత్సహించారు.వానలు ఆలస్యం అయితే పూర్వం నుంచి కప్పతల్లి ఆట ఆడే సాంప్రదాయం వస్తోంది.ఈ మేరకు కప్పల పెళ్లిళ్లు చేయాలనే ఆలోచనతో రెండు కప్పలను తీసుకొని వాటికి పసుపు కుంకుమలు అలంకరించి వస్త్రంలో కట్టారు.వీటిని రోకలిబండకు కట్టి కావడి తరహాలో భుజాలపై మూసుకుంటూ వర్షాల కోసం పాటలు పాడుతూ గ్రామ వీధులలో తిరిగారు. ప్రతి ఇంటి నుంచి ఆయా ఇంటి వారు బిందెలలో నీళ్లు తెచ్చి కప్పలపై,మనుషులపై నీరు పోశారు. కప్పలకు నీరు తగలడంతో బెకబెక అంటూ అరవడంతో మబ్బులు కమ్మి మేఘాలు వస్తాయని నమ్మకం తో చిన్న ముప్పారంలో కప్ప తల్లి ఆట ఆడారు.

## నేడు రైతులకు సీఎం రేవంత్ సందేశం..

- మండల వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్

**నెల్లికుదురు, వెలుతురు జూన్ 23:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేడు (మంగళవారం) సా.5 గం.కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశిస్తూ ముఖాముఖి రైతులతో మాట్లాడనున్నారని మండల వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా,వానకాలం 2025 విజయోత్సవ సంబరాలు పై వీడియో కాన్ఫరెన్స్ లో కర్షకులతో సీఎం మాట్లాడనున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెల్లికుదురు,ఆలేరు, మునిగలవీడు రైతు వేదికలకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాన్ఫరెన్స్ లో పాల్గొనాలని ఆమె కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

-: అనంత చంద్రశేఖర్ గౌడ్



**చండూరు వెలుతురు జూన్ 23:**

సోమవారం రోజున చండూర్ మున్సిపాలిటీ 10 వ వార్డుకి చెందిన మెందికర్ ఈరోజీ గారు అనారోగ్యంతో మరణించారు అట్టి పార్ధివాదేహానికి పూలమాలలు వేసి కుటుంబం సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదేవిధంగా ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలు అందజేయడం జరిగింది చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,కోడి శ్రీనివాసులు ,గంట సత్యం , మంచుకొండ సంజయ్ , కృష్ణారెడ్డి, రావిరాల నగేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ మండలంలో పెద్దపులి సంచారం

**ఆదిలాబాద్,జూన్23( వెలుతురు):**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టించింది. బోథ్ మండల సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఏమరకు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి కనిపించింది. దానికి రెండేండ్ల వయసు ఉంటుందని గుర్తించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో దానిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా, గత గురువారం బోథ్ అతవీ ప్రాంతంలో ఓ దూడపై పెద్దపులి దాడి చేసింది. దీంతో చుట్టుపక్కల తీవ్ర ఆందోళన నెలకొంది.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం...

- 11 ఏళ్ల మోడీ సర్కార్ పాలనలో క్రమశిక్షణ, సుపరిపాలనతో అభివృద్ధికి కొత్త నిర్వచనం...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...



**కరీంనగర్ వెలుతురు జూన్ 23:**

భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలనుపురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి అన్ని మతాలు, కులాల ప్రజల హక్కులను సాధించడానికి, కాపాడడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

## ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్, కార్యక్రమం

### రైతులు,ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 23**



మండలం ఎన్నారం గ్రామంలో నల్ల రమాదేవి మరియు చిలుముల ప్రతాపరెడ్డి (మొత్తం 10 ఎకరాల విస్తీర్ణం) పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డిహెచ్ఎస్ఓ కె. సుభాషిణి , ఉద్యాన అధికారీ కె. కవిత, ఎంఏఓ రామన్నపేట అజీజ్ అలీఖాన్, TGOILFED జిల్లా అధికారి, ఖాజా మొయిను ద్దీన్ మరియు టీజీవో ఐ ఎల్ ఎఫ్ ఈ డి సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి మాట్లాడుతూ "ఆయిల్ పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేయడం జరుగుతుంది. పంట వేసిన 4 వ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ లో పంట చేతికి అంది వస్తుంది. ఈ పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగాపెసర, పత్తి మిర్చి, బొప్పాయి, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకుని రైతు ఆదాయం పొందవచ్చు. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుండి 2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున, ఈ పంటను సాగు చేయడం ఎంతో లాభదాయకం. ఈ పంట సాగులో చీడపీడల సమస్య, కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదు. దళారీ వ్యవస్థ కూడా ఉండదు. ఎకరాకు 57 మొక్కల చొప్పున రాయితీపై 20/- రూపాయలకే రైతుకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా డ్రిప్పు పైపులకు కూడా రాయితీలు అందించబడును. ఎస్సి ఎస్టిలకు 100%, బీసీలకు 90%, ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయబడును. తోట నిర్వహణ యాజమాన్య ఖర్చుల కొరకు మరియు అంతర పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి ?4,200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అని తెలియజేసారు.

## నోముల రవివర్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- 20 లక్షల రూపాయల పరిహారం అందించాలీ.
- ఎన్.పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 23**



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల నాయకులు నోముల రవి వర్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది.అతని పార్థివ దేహానికి ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ, నోముల రవి వర్మ ఒక వికలాంగుడు అయినప్పటికి ఎన్నో కష్టాలకు ఓర్చి తన కుటుంబాన్ని పోషించుకోవడం జరిగింది.అతని ఆరోగ్యం గత కొంత కాలంగా క్షిణించడం తో సైరన్ వైద్యం అందక, ప్రైవేట్ దవాఖానకు వెళ్లలేక మరణించడం జరుగుతుంది. జిల్లాలో వికలాంగులు అనారోగ్యం కారణ వల్ల జిల్లా వ్యాప్తంగా వికలాంగులు ఎంతో మంది ఇలా చనిపోవడం జరుగుతుంది. ఇది కారణం ప్రభుత్వమే ఎందుకంటే ఉపాధి లేక ఆర్థికంలో కోల్పోయి ప్రవేట్ హాస్పిటల్ చూపించే సోమత లేకపోవడం వల్లనే జరిగిందని అయన అన్నారు. అతని మరణం పట్ల ఎన్ పి ఆర్ డి జిల్లా మండల్ కమిటి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. అతని మరణము తో తన కుటుంబం వీదిన పడే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే తన కుటుంబానికి 20 కలక్షల రూపాయల పరిహారాన్ని అందించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, మండల సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్, మంగమ్మ రమాదేవి, తిరుమల్ రెడ్డి, కే. వెంకటేశం, కే. సత్యనారాయణ, తదితరు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా దాడిని నివసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 23**



ఇరాన్ దేశంపై అమెరికా దాడిని నిరసిస్తూ రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లేల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో చమురు నిక్షేపాలు కలిగిన అరబు దేశాలపై ఆర్థిక ఆంక్షలు పెడుతూ, ఆయుధాలతో వ్యాపారం చేస్తూ యుద్ధాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు. పాలస్తీనాలోని గాజుపై దాడి చేసి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న, ఇజ్రాయిల్ దేశం వెనకాల అమెరికా హస్తం ఉందని ఆరోపించారు. అమెరికా యుద్ధం యుద్దోనుమాదంతో మూడో ప్రపంచ యుద్ధం జరిగే ప్రమాదం ఉందని, మూడో ప్రపంచ యుద్ధం వస్తే, మానవ విధ్వంసం తప్పదని దీనికి ప్రపంచ దేశాలు వ్యతిరేకంగా,ఉద్యమిస్తున్నాయని,అన్నారు.భారత ప్రజలు కూడా అమెరికా యుద్ధం ఉన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్, ఇరాక్,పాలస్తీనా దేశాలకు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ త్యాగశీలి : బిజెపి



**నెల్లికుదురు, వెలుతురు జూన్ 23:**

దేశ ఐక్యత కోసం ప్రాణాలను త్యాగం చేసిన త్యాగశీలి డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బిజెపి నాయకులు ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ,కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం,ఒకే చట్టం,ఒకే ప్రధాని ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యాం ప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆయన స్ఫూర్తి తోనే ప్రధాని నరేంద్ర మోదీ కాశ్మీర్ కు సంబంధించి ఆర్టికల్ 370,35 -ఏ రద్దు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు నల్లాని పాపారావు,పర్ని ప్రభాకర్ రెడ్డి,రాస యాకిరెడ్డి,జాటోత్ యుగంధర్,కుక్కల ఐలయ్య,తోట రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ పిఎస్ ల ఏర్పాటు పై ప్రభుత్వ కపట ప్రేమ..

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్



**నెల్లికుదురు, వెలుతురు జూన్ 23:**

తెలంగాణలోని ప్రతి జిల్లాకు 10 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేస్తానని చెప్పి, కేవలం 12 జిల్లాలకు 210 స్కూల్స్ ఏర్పాటు చేయడం సహేతుకం కాదని టిపిటిఎఫ్ మానుకోట జిల్లా అధ్యక్షులు బలాష్ఠి రమేష్ అన్నారు. నెల్లికుదురు మండల శాఖ అధ్యక్షులు ఎడెల్లి యాకయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జిల్లాలో 42 శాతంపైగా గిరిజను లు ఉండగా ఒక్క పూర్వ పిఎస్ కూడా అనుమతి ఇవ్వకపోవడం ప్రభుత్వ కపట ప్రేమని తెలియజేస్తోందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో నర్సరీ నుండి ఎల్కేజీ,యూకేజీలు ప్రారంభించి బలోపేతం చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మాట్లాడుతూ 2020 నుండి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కొత్త వెంకటేశ్వర్లు,మండల కమిటీ సభ్యులు పద్మావతి, శ్రీరాం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎంపీడీవోకు బిజెపి వినతి..




**నెల్లికుదురు, వెలుతురు జూన్ 23:**

మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల రాజుల కొత్తపల్లి గ్రామాలలో తెగిన చెరువు కట్టలకు మరమ్మతు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా నేత నల్లాని పాపారావు మాట్లాడుతూ.. వర్షాకాలం నెత్తిమీదికి వచ్చినా చెరువు కట్టలు రిపేర్ చేయకపోవడం దారుణమన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలకే మంజూరు చేసుకుంటున్నారని విమర్శించారు. వెంటనే కట్టలు మరమ్మతు చేసి, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు చందు రాజకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పర్నే ప్రభాకర్ రెడ్డి,రాస యాకిరెడ్డి,జాటోత్ యుగంధర్, కుక్కల ఐలయ్య,తోట రమేష్,సురేష్,రామోజీ, జవహర్లాల్ పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా పూలతో ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**మనోహరాబాద్ వెలుతురు జూన్ 23:**

ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాగాలు, రెండు చట్టాలు చెల్లవంటు నినదించిన స్వాతంత్ర సమరయోధులు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు లిడా,, శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్, జిల్లా నాయకులు పురం మహేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఐలయ్య, టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం, బూత్ కమిటీ అధ్యక్షులు సందా ప్రవీణ్ యాదవ్, కళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్, ఎర్ర కృష్ణ, నాగు ముదిరాజ్, నేతికుంట గణేష్,వడ్ల ప్రవీణ్ చారి,సదశివుడు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 23:**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలము జంగంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లింగయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుండడం వలన ప్రజల కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని ఇట్టి ఇందిరమ్మ ఇండ్లను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు జంగంరెడ్డిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు హరి నారాయణ గౌడ్ కార్యకర్తలు, మండల హౌసింగ్ శాఖ ఏ ఈ రుక్ నందన్, పంచాయతీ కార్యదర్శి రాజారాం అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నామాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక



**గట్టుప్పల్ వెలుతురు జూన్ 23:**

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ అధ్యక్షతన నామాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షులుగా జాజుల యాదయ్య గౌడ్ అధ్యక్షులు, మద్ది లింగయ్య ఉప అధ్యక్షులు, నడ్డి శంకర్కోశాధికారి, ఆది శేకర్ ప్రధాన కార్యదర్శి, జంపాల రమేష్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అయితే రాజు శేఖర్, వేముల సైదులు, చెనగోని సాయిలు, భీమనపల్లి లింగయ్య, చెనగోని యాదయ్య, గుండెబోయిన వెంకటయ్య. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రతినిధులను అందరూ పార్టీ కార్యకర్తలు పాల్గొని పార్టీకి అహర్నిశలు పనిచేసే వారిని ప్రజలకు అందుబాటులో ఉండే వారిని ఎన్నుకోవాలని తీర్మానించి పై కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, కంచుకట్ల యాదయ్య,సురిగి యాదయ్య, భీమనపల్లి రాములు మాజీ ఉపసర్పంచ్లు, బొడ్డు గణేష్, గోల్కొండ వెంకటేష్, తోటకూరి వీరయ్య, ముత్యాల మల్లయ్య, మంటిపెల్లి సత్తయ్య, జాజుల లింగం గౌడ్, కంచుకట్ల గణేష్, కంచుకట్ల రాకేష్ , చెనగోని నరేష్, భీమనపల్లి ముత్తయ్య, గుండెబోయిన కృష్ణ, మాదుగుల యాదయ్య, భీమనపల్లి రామచంద్రం, జంగం మహేష్, సంక బుడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో చదువులో ఏకాగ్రత పెంపొందుతుంది

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23**

క్రీడలతో విద్యార్థులలో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. ఒలంపిక్ డే రన్-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన రన్లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంతరెడ్డి, ఎ.సి.పి. ప్రకాష్, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. దుర్గాప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలతో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, స్నేహభావం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకొనే నిబద్ధత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ప్రమోద్రావు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాలో 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో నగదు జమ

### - జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23**



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 51 వేల 13 మంది రైతులకు సంబంధించిన 197 కోట్ల 74 లక్షల 10 వేల 196 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పన

### - జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్మన్, ప్రధానమంత్రి జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్, ప్రధానమంత్రి ధర్తీ అభ జనభాగీదరి అభియాన్ కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 500 మంది గల గ్రామాలను 50 శాతం గిరిజన జనాభా గల 7 మండలాలలోని 11 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ గ్రామాలలో మౌళిక వసతుల కల్పన, విద్య, వైద్య, రవాణా, రోడ్ల నిర్మాణం, సంక్షేమ, ప్రభుత్వ పథకాల కల్పన ద్వారా రాబోవు 7 సంవత్సరాలలో గిరిజన గ్రామాల స్వరూపం మార్చడమే ముఖ్య ఉద్దేశ్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో మిగతా గిరిజన గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధి పథంలో పయనించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సోమవారం రోజున హాజీపూర్ మండలం నగరం గ్రామంలో ఆధార్ జనరేటె, ఆయుష్మాన్ భారత్ నమోదు, జన్ ధన్ ఖాతాలు, ఎల్.పి.జి. కనెక్షన్, రేషన్కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్, ఉపాధిహామీ పథకం క్రింద నమోదు, శ్రమ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమాలపై గిరిజన నాయకుల సమక్షంలో గిరిజన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

## కంచగచ్చబౌలి భూములపై విచారణ వాయిదా

**హైదరాబాద్,జూన్23( వెలుతురు):**

కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను సీజే ధర్మాసనం 3 వారాలకు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములను గతంలో టీజీఐఐసీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలో భూములను జేసీబీలతో చదును చేసింది. దీన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వాదనల సందర్భంగా.. టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో.. హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయి

- సిపిఎం గెలుపు కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలి.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 23**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గెలిస్తేనే, గ్రామాలు ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందుకు పోతాయని గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు ఉత్సాహపూరితంగా జరిగాయి.రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నిస్వార్థంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రామన్నపేట మండలంలో అధిక గ్రామాల్లో గెలిపించి, విజయ డంకా మోగించాలన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వం అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి పోరాటం చేస్తుందన్నారు. "ఊర్లో పెళ్ళికి కుక్కల హడావిడి" అన్నచందంగా ఐదు సంవత్సరాల పాటు పట్టణాల్లో, ఇతర వ్యాపార వ్యాపకాల్లో ఉండి ఎన్నికల రాగానే డబ్బులు,మద్యం వెదజల్లుతూ గ్రామ ప్రజలను మాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారనిఅన్నారు.అలాంటివారిని గెలిపిస్తే కాంట్రాక్టులు, కమిషన్లతో గ్రామాన్ని దోచుకు తింటారు. ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా నాయకులను కమ్యూనిస్టులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం కార్యకర్తలు గ్రామాల్లో




స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తాచాటెందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.

రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యుడు జల్లల పెంటయ్య మండలంలో అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.రామన్నపేట మండలంలో గత కాలం నుండి అనేక సమస్యలు పేరుకుపోయాయని, వాటి పరిష్కారంకోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, దశాబ్దాలుగా పూర్తి కానీ ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి కాక రైతాంగం ఇబ్బంది,పడుతుంది.గ్రామాల్లోకి లింకు రోడ్లు దెబ్బతిని ప్రయాణాలు నరక కూపాలుగా మారాయని అన్నారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతొ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే నడపాలని అన్నారు.

మండల వ్యాపిత సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో, ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవి మిగులు నిధుల అవినీతిపై విచారణ జరపాలి

- నెలరోజులు గడుస్తున్నా ఆడిట్ రిపోర్ట్ ఇవ్వరా..?
- డీఈవో, జిసిడిఓ, ఎఫ్ఏఓ లు స్వంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నరు..?
- అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి వెలుతురు జూన్ 23:**



కేజీబీవీ మిగులు నిధుల అవినీతిపై నెల రోజులు గడుస్తున్నా ఆడిటింగ్ రిపోర్ట్ ఎందుకు ఇవ్వటం లేదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు.దఈమేరకు సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 15 కేజీబీవీలు, 3 మోడల్ స్కూల్ హాస్టళ్లల్లో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని మిగులు నిధులు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రోసిడింగ్ కు విరుద్ధంగా వనపర్తి జిల్లా డీఈఓ, జీసీడీఓ, ఎఫ్ఏఓ లు స్వంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నరని, జిల్లా సమగ్ర శిక్ష బ్యాంక్ ఖాతాకు మిగిలిన నిధులు జమ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ప్రోసిడింగ్ లో ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా వనపర్తి జిల్లాలో మిగులు నిధులు ఎందుకు మళ్లించుకున్నరని, కేజీబీవీల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు, మినీ వాటర్ ప్లాంట్లు, ఇతర సామాగ్రి కొనుగోలుకు కొటేషన్లు ఎందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు. ఫేక్ కొటేషన్లు పెట్టి కమీషన్లు తీసుకొని బిల్లులు ఎలా చెల్లిస్తారని, జిల్లాలో కేజీబీవీలలో వస్తువుల కొనుగోలుకు జిల్లా పర్చేజింగ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేయలేదని, కేజీబీవీలలో ఎస్ఓలు ఇష్టం వచ్చినట్లు బిల్లులు పెడితే విచారణ చేయకుండా ఎలా అమోదం తెలిపారని మండిపడ్డారు. కేజీబీవీ మిగులు నిధులు అవినీతి, అక్రమాలపై పత్రికల్లో వచ్చిన వార్తలకు ఇంత వరకు చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని, కేజీబీవీ మిగులు నిధుల వినియోగంపై ఆడిటింగ్ మొక్కుబడిగా ఎందుకు చేశారని, కేజీబీవీలకు వెళ్లి ఆడిటింగ్ చేయకుండా వనపర్తి కేజీబీవీలో కూర్చుని ఆడిటింగ్ చేశారంటే ఆడిటింగ్ అధికారులు కూడా అమ్ముడు పోయారని తెలుస్తుందన్నారు. కేబీవీలలో నిరుపేద బాలికలకు నాణ్యమైన ఫుడ్ అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచితే వాళ్ల కడుపు కొట్టి ప్రతినెల బోగస్ బిల్లులతో కమీషన్లు తీసుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీలలో బోగస్ బిల్లులు పెట్టించి కమీషన్లు వసూలు చేస్తున్నట్లు జీసీడీఓ శుభలక్ష్మిపై అనేక ఆరోపణలు వచ్చినా విచారణ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేజీబీవీలు, మోడల్ స్కూల్ అటాచ్డ్ హాస్టళ్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై నికార్సయిన ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను ఎంక్వైరీకీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, పాండురంగ యాదవ్, దేవర శివ, మహేందర్ నాయుడు,




ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ గౌడ్, అంజన్న యాదవ్, చెలిమిల్ల రామన్ గౌడ్, అక్కల మల్లేష్,అస్కని రమేష్, ప్రవీణ్ గౌడ్, శివకృష్ణ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన గోమాస బింగమ్మ, గోమాస భాగ్యలక్ష్మి, గోమాస ధనలక్ష్మి, దుర్గం సౌందర్య తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి షరతులు లేకుండా లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్లో ఈ పథకం కొరకు నిధులు పెంచాలని, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు. లక్షెట్టిపేట మండలం పాతకొమ్ముగూడెం గ్రామానికి చెందిన శంకరి సత్యం తనకు ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం ఎస్.సి. కాలనీవాసులు తమ ప్రాంతంలో ఒక అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కిరణ్ కుమార్ హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం క్యాతనపల్లి వరకు నడుస్తున్న ఆర్.టి.సి. బస్సును మందమర్రి వరకు నడిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గంగవరపు శ్రీహరి తాను కోటపల్లి మండలంలోని లింగన్నపేట, రాజారాం గ్రామాలలో మహిళ భవనములను నిర్మించాలని, సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన అంకం సాగర్ సివిల్ కాంట్రాక్టర్ అయిన తాను హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో స్లాబ్ కల్వర్టు పని పూర్తి చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ట సుశీల ఒంటరి మహిళ అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం కమ్మరివాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాను 3 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాను అని, తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన దేవి లక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాలని, ప్రతి



దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన అశోక్ నగర్ బిజెపి శ్రేణులు...

**కరీంనగర్ వెలుతురు జూన్ 23:**

జనసంగ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు సోమవారం రోజున కరీంనగర్ లోని అశోక్ నగర్ లో స్థానిక బిజెపి నేత జి. వి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన గొప్ప దేశ నాయకుడని ఆయన కొనియాడారు.

ఈ సందర్భంగా అశోక్ నగర్ లోని పోలింగ్ బూత్ అధ్యక్షులు 228 జింక శ్యామ్ యాదవ్, 229 తూముల ప్రదీప్ కుమార్, 230 కందుకూరు శ్రీ వాత్సవ్ 331 కట్ట రాజేష్ , శక్తి కేంద్ర ఇంచార్జ్ జీవి రమణ ఉప్పునూటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.





# డాక్టర్. శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి



**సూర్యాపేట వెలుతురు జూన్ 23:**

భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి, అనంతరం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర శకుంతల గారి ఆధ్వర్యంలో, స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించినటువంటి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై డా. శ్యామాజీ గారి త్యాగాలను స్మరించుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు... చల్ల శ్రీలతరెడ్డి "డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తిత్వం. వారు స్వాతంత్ర్యానంతర భారత రాజకీయం లో విలక్షణ మార్గాన్ని ఎంచుకుని దేశ సమగ్రత, ఏకత్వం కోసం నిరంతరంగా కృషి చేశారనీ, ప్రఖ్యాత విద్యావేత్తగా, 33ఏళ్ల వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ చాన్సలర్‌గా నియమితులై, విద్యా రంగంలో నూతనోత్సాహాన్ని తీసుకొచ్చారని కొనియాడారు... వారు కేంద్ర మంత్రిగా పనిచేసినపుడు పారిశ్రామికాభివృద్ధికి మార్గసూచినిచ్చారు. అయితే జమ్మూ కాశ్మీర్ విషయంలో నెహ్రూ ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా (ఆర్టికల్ 370) కల్పించడమూ, ఆ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులను దేశంలో విలీనపరచకుండా ఉంచడమూ ఆయనకు అందలేని విషయాలు అయ్యాయని, ఆయన అభిప్రాయం ప్రకారం – "దేశం ఒక్కటే అయితే, రాజ్యాంగం ఒక్కటే ఉండాలని, రెండు జెండాలు, రెండు ప్రధానులు అనే వ్యవస్థ దేశాన్ని చీల్చే ప్రయత్నమే అవుతుంది." అని హితవు పలికారు... ఈ నినాదంతో 1953లో ఆయన్ను కాశ్మీర్‌లో ప్రవేశించిన వెంటనే అరెస్ట్ చేయడం జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని పట్టించుకోకుండా జైలులో నిర్లక్ష్యంగా ఉంచారని జూన్ 23న ఆయన మరణించడంతో, అది అనుమానాస్పద మృతిగా చరిత్రలో నమోదైందన్నారు. నెహ్రూ ప్రభుత్వం ఆయన మరణంపై పూర్తిస్థాయిలో విచారణ చేయకపోవడమూ, ఈ సంఘటనకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడమూ ఆవేదన కలిగించే అంశాలుగా ఉన్నాయన్నారు... వారి త్యాగం భారతదేశ సమగ్రతకు బలమైన నాంది. ఆయన బలిదానమే భవిష్యత్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రక నిర్ణయాలకు బీజమైంది. దేశం పట్ల ఆయనకున్న రాజీపడనటువంటితత్త్వం నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలన్నారు... ఇలాంటి మహానుభావుని బలిదానాన్ని స్మరించుకుంటూ, ఈ బలిదాన్ దివస్‌ను నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణకు సూచకంగా మొక్కలు పంపిణీ చేయడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదిగా భావిస్తున్నామన్నారు... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై డా. శ్యామాజీ గారి త్యాగాలను పునఃస్మరించుకోవాలని అన్నారు... ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర మల్సూర్ గౌడ్, జల్లా జనార్ధన్, బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రాంచంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, చల్లమల నరసింహ, రుక్మారావు, మన్మధరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, మహేష్, లింగారెడ్డి, కాషయ్య, ఫణినాయుడు, రవి, తాళ్ల నరేందర్ రెడ్డి, శోభారెడ్డి, మౌనిక, దాసరివెంకన్న, బైరు విజయ్ కృష్ణ, వర్మ, గణేష్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# వర్షాకాల సమయంలో రైతులు తమ చేనులకు వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**సత్నాల మండలం వెలుతురు జూన్ 23:**

వర్షాకాల సమయంలో రైతులు తమ చేనులకు వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, ఈ విషయమై ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఇందులో భాగంగా సోమవారం సత్నాల మండలం సైద్పూర్ గ్రామంలో చేనులకు వెళ్లడానికి రహదారి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. విడతలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షాకాలం సైతం చేనులకు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని ఎంచుకోవడం జరిగిందని ఇప్పటికే ఆరున్నర కోట్ల రూపాయలతో 100 కిలోమీటర్ల రోడ్డు పనులకు మంజూరు చేయడంతో పాటు పనులు కొనసాగుతున్నాయి అన్నారు. మరింత నిధుల అభివృద్ధి చేసి రోడ్లు లేని కులాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చేనులకు రోడ్లు వేసే సమయంలో ఇరుకుగా ఉన్న మార్గం ఉన్న చోట రైతులు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ . తారు. దినేష్. సురేష్ ప్రవీణ్ అధికారులు తదితరులున్నారు

# చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 23 :**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన,హనుమాన్ చాలీసా, గీతా పారాయణం, లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ, సమస్త పద్మశాలి సంఘం నారాయణ్ ఖేడ్ వారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం...

- క్రమశిక్షణ , సుపరిపాలనతో 11 ఏళ్ల మోడీ సర్కార్ వికసిత్ భారత్ లక్ష్యంతో అభివృద్ధికి కొత్త నిర్వచనాన్నిచ్చింది...
- 11 ఏళ్ల బిజెపి పాలన దేశ ప్రజలందరికీ అమృతకాలంలాంటిది
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి...
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి, అర్హత కౌశిక్ రెడ్డికి లేదు..
- ఇల్లందకుంట సంకల్ప సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**ఇల్లందకుంట వెలుతురు జూన్ 23:**

భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి పనిచేస్తుందని, , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా సోమవారం రోజున ఇళ్ళందకుంట మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన ఆయన ముందుగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని సాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని కృష్ణా రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

## పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో...

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు . పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, బండి సంజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి అర్హత కౌశిక్ రెడ్డికి ఎక్కడిదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి తనస్థాయి ఏంటో తెలుసుకోకుండా, దిమాక్ లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటు వేయకపోతే చచ్చిపోతానని బెదిరించి, నేడు నియోజకవర్గ సమస్యలను ప్రజలను గాలికి వదిలేసి , పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ నీకు దేవుడైతే పూజలు చేసుకో.. భజనలు చేసుకో.. కౌశిక్ రెడ్డి..! కాళేశ్వరం అవినీతి, ఫోన్ టాపింగ్ గురించి , మీ అవినీతి ప్రజలందరికీ అర్థమైంది.. ఇంకా డ్రామాలు ఎందుకు?కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ టాపింగ్ చేసింది ఎవరు..? దీనికి సమాధానం చెప్పే దమ్ము ధైర్యం కౌశిక్ రెడ్డి నీకు ఉందా...? ఎమ్మెల్యేగా హుజురాబాద్ నియోజకవర్గం పై బాధ్యత లేదు. ఎప్పుడూ ఏదో పనికిమాలిన వివాదంతో పబ్లిక్ సిటీ కోసం ఆరాటపడం తప్ప కౌశిక్ రెడ్డి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. కౌశిక్ రెడ్డి ఇకపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని, కేంద్ర మంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి, గురుకుంట్ల సాంబయ్య, అంతం ఎల్లారెడ్డి,తాళ్ల లావణ్యపాపిరెడ్డి,మట్ట పవన్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, సంజీవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి...

- రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించకపోతే భార్య పిల్లలతో కలిసి నిరాహార దీక్ష చేపడతాం.
- పుట్టెడు చాకిరి చేస్తున్న , శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం, అసలు జీతాలే చెల్లించకపోవడం దారుణం..
- మీడియాతో ఆయుష్ వైద్యుల సంఘం ఆవేదన.



**కరీంనగర్ వెలుతురు జూన్ 23:**

కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగాలతో , అరకొర జీతాలు కూడా సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , పుట్టేడు చాకిరి చేస్తున్న , శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం, జీతాలు సమయానికి అందించకపోవడం దారుణమని , ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఏం ఆయుష్ వైద్యుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఎన్ హెచ్ ఎం నాయకులు మీడియా తో మాట్లాడుతూ గత మే నెలలో అందాల్సిన జీతం ఇవ్వలేదని, ఈ నెల అటెండెన్స్ కూడా పంపించామని, ఇంకో వారం రోజులు అయితే జూన్ నెల వస్తుందని , పిల్లల పాఠశాలలు మొదలవుతాయని , జీతాలు సమయానికి ఇవ్వకపోవడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బాధలు పడుతున్నామని లోగడ మంత్రులు, నాయకులు, ఉన్నత అధికారులకు మొరపెట్టుకున్న కనికరం లేకుండా పోయిందన్నారు. రేపు మాపు అంటూ అందించే జీతాలపై దాటవేత ధోరణి అనుసరిస్తున్నారని , ఖచ్చితంగా జీతాలు ఎప్పుడు వస్తాయో చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా తమ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని , సమాన పనికి సమాన వేతనం అందించి మమ్మల్ని శ్రమ దోపిడి నుంచి విముక్తుల్ని చేయాలని కోరారు. జీతాల మీద ఆధారపడిన ఉద్యోగుల జీవితాలను రోడ్డున పడే విధంగా చేయవద్దని ప్రాధేయపడ్డారు. రాబోయే జూలై నెల ఒకటో తేదీ వరకు మే, జూన్ రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని , లేని యెడల ఎన్ హెచ్ ఎం ఆఫీసు ముందు ఉద్యోగుల భార్యా పిల్లలతో కలసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా ఆరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

**స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా దాటవేత**

**హైదరాబాద్,జూన్23( వెలుతురు):**

తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం ఆరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఐదుసార్లు విచారణకు లోనైన ఆయన, ఈసారి కూడా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో నిర్ధారించింది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రశ్నిస్తే ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించట్లేదని సమాచారం. ఆయన నుంచి వచ్చే సమాచారంపై రాజకీయ పార్టీల నేతల ప్రమేయంపై స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు విచారణల్లో ప్రభాకర్ రావు సూటిగా సమాధానాలు ఇవ్వకుండానే తప్పించుకుంటున్నారని తెలుస్తోంది. మావోయిస్టులతో సంబంధాల పేరుతో వందల మంది రాజకీయ నాయకులు, పాత్రికేయుల ఫోన్‌లు ఒకేసారి ట్యాప్ చేయడం వెనుక ఉన్న కారణాలను ప్రశ్నించినప్పటికీ, ఆయన క్లారిటీ ఇవ్వలేదని సమాచారం. అందుకే ఈ వ్యవహారాన్ని సిట్ బృందం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశముంది. ఈ కేసులో ప్రస్తుతం మరికొంతమంది రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఇవాళ రికార్డ్ చేయనున్నారు. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అనేక మలుపులతో ముందుకు సాగుతోంది.

# జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 23:**

సోమవారం ఆదిలాబాద్ ఇంద్ర ప్రియదర్శిని స్టేడియం నుండి నిర్వహించిన ఒలంపిక్ డే రన్ ను ట్రైని కలెక్టర్ సలోని తోకలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రన్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కలిసి క్రీడారంగానికి ఖేలో ఇండియా ద్వారా మరిన్ని నిధులు తీసుకరావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

అంతకుముందు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సత్కరించి అభినందనలు తెలిపారు. గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, డీవైఎస్‌వో శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర పాల్ ఉన్నారు.





# ప్రజల నెత్తిన 500 కోట్లకు ఎపి ఇవి ఎన్‌ఫ్రా టోపీ

- రెండింతల డబ్బుల ఆశతో మోసపోయిన ప్రజలు
- సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు




**హైదరాబాద్, జూన్ 23( వెలుతురు):**
పెట్టుబడి పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బై బ్యాక్ పాలసీ ద్వారా అనతి కాలంలోనే ఒకటికి రెండింతలు డబ్బులు ఇస్తామంటూ చెప్పి బాధితులను నట్టేటా ముంచేశారు. ఏవీ ఇన్ఫ్రాక్రాన్ పేరిట ఈ భారీ మోసం చేశారు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏవీ ఇన్ఫ్రా ఛైర్మన్ విజయ్ గోగుల.. మాదాపూర్ కేంద్రంగా బై బ్యాక్ పేరుతో వసూళ్లు చేపట్టాడు. ఏవీ ఇన్ఫ్రాలో పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేన్ చేస్తామని హామీ ఇచ్చాడు. నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా తదితరప్రాంతాల్లో వెంచర్లు ఉన్నాయంటూ నమ్మించాడు. 18 నెలలకు 50శాతం అదనంగా ఇస్తానని చెప్పి చేతులు ఎత్తేశాడు. తీరా అడిగితే 18 నెలల తర్వాత ఇంకో ప్రాజెక్ట్ ఉంది అక్కడ ఇస్తాను అంటూ దాటవేసే ప్రయత్నం చేశాడు ఛైర్మన్ విజయ్. గట్టిగ అడిగితే.. బ్లాంక్ చెక్కులు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నాడు. దుర్గం చెరువు దగ్గర ఏవీ ఇన్ఫ్రా కార్యాలయం కేంద్రంగా దందా ప్రారంభించాడు. సుమారుగా రూ. 500 మందికి వరకు బాధితులు ఉన్నారు.. రూ.500 కోట్ల వరకు మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. రాజు అనే వృద్ధుడు ఏకంగా రూ.84 లక్షల పెట్టుబడి పెట్టాడు.. ప్రస్తుతం విజయ్ పై మాదాపూర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్




**హైదరాబాద్, జూన్ 23( వెలుతురు):**
తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమాన సేవలకు కేంద్రంగా ఉన్న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం భారీ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రయాణికుల రద్దీ, విమాన రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని సుమారు రూ.14,000 కోట్లతో విస్తరించాలని యోచిస్తోంది. రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ కనెక్టివిటీకి ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్ట్ ను చేపడుతున్నారు. ఈ విస్తరణ.. నగరం ఆర్థిక వృద్ధికి, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడనుంది.2008లో ప్రారంభమైన శంషాబాద్ విమానాశ్రయం.. అతి తక్కువ కాలంలోనే భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ఒకటిగా మారింది. దీని ప్రస్తుత సామర్థ్యం పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడం లేదు. హైదరాబాద్, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ కేంద్రంగా మారడంతో.. అంతర్జాతీయ, దేశీయ ప్రయాణాల డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని సిద్ధం చేయడానికి విస్తరణ అవసరమని గుర్తించింది.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక కొత్త టెర్మినల్, విమానాల రాకపోకలను సులభతరం చేయడానికి ఒక అదనపు రన్‌వేను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన మౌలిక సదుపాయాలు విమానాశ్రయం కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వచ్చే ఏడాది ప్రారంభంలోనే విస్తరణ పనులను మొదలుపెట్టి.. 2029 నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కాలపరిమితిలో.. పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి %+ఎxూూా% కృషి చేయనుంది.రూ.14,000 కోట్ల భారీ పెట్టుబడి కేవలం మౌలిక సదుపాయాల పెంపుదలకు మాత్రమే పరిమితం కాదు.. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై బహుముఖ సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. విమానాశ్రయం విస్తరణ పనుల ద్వారా ప్రత్యక్షంగా.. పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, ఇతర అనుబంధ పరిశ్రమలకు ఇది ఊతమిస్తుంది. అంతేకాకుండా.. మెరుగైన వాయు కనెక్టివిటీ పర్యాటక రంగానికి, వాణిజ్య కార్యకలాపాలకు, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుంది. ఈ విస్తరణ ప్రాజెక్టులో సుస్థిరత అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, స్మార్ట్ ఎయిర్‌పోర్ట్ ఫీచర్లను ఉపయోగించి భవిష్యత్ అవసరాలకు ధీటుగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలని జీఎంఆర్ భావిస్తోంది. రానున్న పదేళ్లలో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మారాలనే లక్ష్యంతో ఈ విమానాశ్రయం విస్తరణ ఒక కీలకమైన సాధనంగా నిలుస్తుంది. ఇది హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో మరింత ప్రముఖంగా నిలుపుతుంది.

# ఆర్మీ ఏరియాలో నలుగురి చోరబాటు

## ఉగ్రకోణం లేదని పోలీసుల వెల్లడి

**సికింద్రాబాద్. జూన్ 23( వెలుతురు):**
తిరుమలగిరి పి ఎస్ పరిధిలో ఆర్మీ ఎం.సి. ఈ.ఎం. ఈ లో నలుగురు ఆగంతకులు చొరబడ్డ కేసులో ఉగ్రవాద కోణం లేదని ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ స్పష్టం చేశారు. ఆర్మీ క్యాంటీన్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి రాకేష్, అలీ,నగ్మా భాను ల నుండి డబ్బులు తీసుకుని మోసం చేయాలని కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆశిష్ పన్నాగం పన్నినట్టు ఆమె తెలిపారు. బీహార్ కు చెందిన ఆశిష్ కుమార్ మధ్యప్రదేశ్ మహారాష్ట్రలకు చెందిన రాకేష్, ఆలియా,నగ్మాభాను లు హైదరాబాదులో టిప్ కాన్ అనే కంపెనీలో సెక్యూరిటీ సిబ్బంది గా విధులు నిర్వహించేవారు. ఆశిష్ కుమార్ సూపర్వైజర్ గా అతని కింద వీరు ముగ్గురు సెక్యూరిటీ గార్డులుగా పనిచేసేవారని అన్నారు. ఆర్మీ క్యాంటీన్లో ఉద్యోగాలు ఉన్నాయంటూ వారిని నమ్మించి ఆర్మీ ఎంసీఈఏంఈ వద్దకు వీళ్లను తీసుకువెళ్లినట్లు డిసిపి పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసిన ఎయిర్ ఫోర్స్ అధికారి దుస్తులు ధరించి నకిలీ ఐడి కార్డును సృష్టించుకుని ఆర్మీ నిషేధిత ప్రాంతంలోకి ప్రవేశించినట్లు తెలిపారు. అక్కడే ఫోటోలు, వీడియోలు తీస్తున్న క్రమంలో ఆర్మీ అధికారులు వారిని ప్రశ్నించి అదుపులోకి తీసుకొని తిరుమలగిరి పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. తిరుమలగిరి పోలీసులతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అన్ని కోణాలలో దర్యాప్తు చేసిన అనంతరం ఈ కేసులో ఉగ్ర కుట్రలేదని నిర్ధారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఆశిష్ కుమార్ ను రిమాండ్ నిమిత్తం చంచల్ గూడ జైలుకు పంపినట్లు, మిగిలిన ముగ్గురికి నోటీసులో అందించి పంపినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరింత లోతుగా విచారణ సాగుతున్నట్టు తెలిపారు. అయితే గతంలో బీహార్ కలకత్తాలలో కూడా ఆశిష్ కుమార్ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు విచారణలో వెల్లడైందని డిసిపి తెలిపారు.

# పర్యాటక, విహార కేంద్రంగా చర్లపల్లి చెరువు..

**హైదరాబాద్, జూన్ 23( వెలుతురు):**
హైదరాబాద్‌లోని జలవనరుల పునరుజ్జీవనానికి, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించే లక్ష్యంతో.. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీడెవలప్‌మెంట్ అథారిటీ ( హైడ్రా) చర్లపల్లి చెరువుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా చర్లపల్లి చెరువును సందర్శించారు. ఈ సందర్శన.. తదనంతర సమావేశం 58 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును ఆధునీకరించి పర్యాటక, విహార కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశాయి.చర్లపల్లి చెరువు దాని చుట్టూ ఉన్న పరిసరాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోలేదు. అయితే.. హైడ్రా కమిషనర్ రంగనాథ్, జైళ్లశాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అధికారులతో కలిసి ఈ చెరువు ఆధునీకరణపై సమగ్రంగా చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న నీటి ప్రవాహ మార్గాలైన 'ఇన్‌లెట్', 'అవుట్‌లెట్'లను పరిశీలించిన రంగనాథ్.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటం, జీవవైవిధ్యానికి గణనీయమైన అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది పర్యావరణ పరిరక్షణకు, స్థానిక జీవావరణ వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతుంది.ఈ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా.. చర్లపల్లి చెరువు చుట్టూ బలోపేతమైన కట్టను నిర్మించి, పకడ్బందీగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. ఇది ఆక్రమణల నుంచి చెరువును కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో స్థానికులకు ఒక సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది.చర్లపల్లి చెరువును కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా.. ఒక ఆకర్షణీయమైన పర్యాటక, విహార కేంద్రంగా అభివృద్ధి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా.. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి (వాకింగ్ పాత్‌వే) ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా.. చెరువు పరిసరాల్లో అందమైన మినీ పార్కులు, విశాలమైన పచ్చదనం కోసం చెట్లు, సందర్శకుల కోసం సౌకర్యవంతమైన సీటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఇవన్నీ పూర్తయితే చర్లపల్లి చెరువు కేవలం స్థానికులకు మాత్రమే కాకుండా.. హైదరాబాద్నగరవాసులకు ఒక ముఖ్యమైన విహార కేంద్రంగా మారుతుందని అధికారులు ఆశిస్తున్నారు.హైడ్రా తెచ్చిన సంబురం.. పండగే పండగ..చెరువు అభివృద్ధికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఈ డీపీఆర్ ప్రాజెక్టు అమలు, నిధుల వినియోగం, కాలపరిమితిపై స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తుంది. చర్లపల్లి చెరువు ఒక గొలుసుకట్టు చెరువుల వ్యవస్థలో భాగం. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట వంటి చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. అంతేకాకుండా.. చెరువుకు మురుగు నీరు కలవకుండా నిరోధించడానికి ఒక ప్రత్యేక డైవర్షన్ నాలా కూడా ఉంది. ఇది చెరువు నీటి స్వచ్ఛతను కాపాడుతుంది.ఈ ప్రాజెక్టు అమలుకు నిధుల సేకరణలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. చర్లపల్లి ప్రాంతంలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ చెరువు అభివృద్ధి కోసం %జూ=% కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా తెలిపారు. ఇది ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. పారిశ్రామిక సంస్థలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, స్థానిక పర్యావరణ పరిరక్షణకు, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ముందుకు రావడం ప్రశంసనీయం. చర్లపల్లి చెరువు పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ నగరంలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, పౌర సౌకర్యాల పెంపుదలకు ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.



# సిటీలో పెరగనున్న మరిన్ని హోటల్స్

**హైదరాబాద్, జూన్ 23( వెలుతురు):**
హైదరాబాద్‌లో ఆతిథ్య రంగం అభివృద్ధి చెందుతోంది. రానున్న ఏడేళ్లలో దాదాపు 25 స్టార్ హోటళ్లు, రిసార్ట్‌లు నగరంలో ప్రారంభం కానున్నాయి. ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధి కారణంగా అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రూట్, జీనోమ్ వ్యాలీ ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా ఉండనున్నాయి. దీని ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.హైదరాబాద నగరం విశ్వనగరంగ్గా రూపుదిద్దుకుంటుంది. ఇప్పటికే ఇక్కడ పలు అంతర్జాతీయ స్థాయి కంపెనీలు.. వాటి బ్రాంచ్‌లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో హైదరాబాద్ పేరు మరోసారి మార్మోగిపోయింది. అనేక అంతర్జాతీయ కార్యక్రమాల నిర్వహణకు నగరం వేదికగా మారుతుంది. వైద్య, ఐటీ, ఫార్మా రంగాలకు సంబంధించి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి.అలానే మెడికల్ టూరిజంలో భాగంగా.. మెరుగైన వైద్యం కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఎందరో హైదరాబాద్‌కు తరలి వస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరున్న పలు హోటళ్లు, దేశీయంగా ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలు.. హైదరాబాద్‌లో తమ బ్రాంచ్‌లను విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇందుకోసం డెవలపర్లతో ఒప్పందాలు కుదుర్చుంటున్నాయి. ఈ క్రమంలో రానున్న 5-7 ఏళ్లలో హైదరాబాద్‌లో 25 వరకు స్టార్ హోటళ్లు, రిసార్ట్‌లు ప్రారంభం కాబోతున్నాయి.



ఆ వివరాలు.ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్.. వాటికి సంబంధించి సమావేశాలు, కాన్ఫరెన్స్‌లకు ప్రధాన వేదికగా మారుతుంది. ఇటీవల నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల కోసం వివిధ దేశాలకు చెందిన అందాల భామలు, స్పాన్సర్లు, ఇతర ప్రముఖులు వందల సంఖ్యలో హైదరాబాద్‌కు తరలి వచ్చారు. అంతేకాక ఈమధ్య కాలంలో విదేశాల నుంచి ఐటీ కంపెనీల సీఈవోలు, క్లయింట్లు తరచుగా ఇక్కడి బ్రాంచ్‌లను పరిశీలించడానికి వస్తున్నారు.అయితే కొన్ని సందర్భాల్లో వారు కోరుకున్న స్టార్ హోటళ్లలో రూమ్స్ దొరకక ఇబ్బంది పడుతున్నారు. ఇక భవిష్యత్తులో ఇలాంటి అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని.. పలు హోటల్ గ్రూపులు విస్తరణకు రెడీ అవుతున్నాయి. దీంతో రానన్న 5-7 ఏళ్లలో హైదరాబాద్‌లో 25 వరకు స్టార్ హోటల్స్ , రిసార్ట్‌లు రాబోతున్నాయి. దీని వల్ల ఉపాధి పెరిగే అవకాశం కూడా ఉంది.ఇక వీటిల్లో ఎక్కువ సంఖ్యలో రిసార్ట్‌లు, స్టార్ హోటల్స్.. ఐటీ కారిడార్ ఏరియా, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రూట్, శామీర్‌పేట జీనోమ్ వ్యాలీతో పాటుగా మరికొన్ని ప్రముఖ ప్రాంతాల్లో ప్రారంభం కాబోతున్నాయి.2030-2032 నాటికి ఇవన్ని ప్రారంభం అయి.. ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి రానున్నాయి.ఇప్పటికే హిల్టన్ హోటల్ అండ్ కన్వెన్షన్, రాడిసన్, కాంటినెంటల్, ఐటీసీ, తాజ్ వివాంటా, జేడబ్ల్యూ మారియట్ వంటి హోటళ్లు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, బుద్వేల్, శంకర్‌పల్లి ప్రాంతాల్లో తమ శాఖలను విస్తరింపచేసే ఆలోచనలో ఉన్నాయని తెలుస్తోంది. కనుక ఆ ఏరియాలకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు.

# భాగ్యనగరంలో బొగ్గు విక్రయ కేంద్రం

**అదిలాబాద్, జూన్ 23( వెలుతురు):**
తెలంగాణలో చిన్న పరిశ్రమలే టార్గెట్ గా సింగరేణి యాజమాన్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. సింగరేణిలో ఏటా 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. తెలంణలోని థర్మల్ విద్యుత్ కేంద్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు సింగరేణి నుంచి ఏటా బొగ్గు సరఫరా జరుగుతోంది.హైదరాబాద్ మహానగరంగా విస్తరించి, అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్నతరుణంలో, నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిశ్రమల నిర్వహణకు అవసరమైన బొగ్గు కోసం ఇన్నాళ్లు రామగుండం లేదా కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోంది. తక్కువ మొత్తంలో బొగ్గు అవసరమైనప్పటికీ , దూరప్రాంతం నుంచి సరఫరా చేసుకోవడంతో రవాణా ఖర్చులు వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. ఈ ప్రభావం బొగ్గు విక్రయాలపై పడటంతో ఆశించిన స్థాయిలో సింగరేణిలో బొగ్గు విక్రయాలు జరగడంలేదు. దీనిపై దృష్టి సారించిన సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ బహిరంగ మార్కెట్ పై కన్నేసింది. బొగ్గు ఎగుమతులు భారీగా పెంచేందుకు భాగ్యనగరాన్ని టార్గెట్ చేసింది. అతి త్వరలో హైదరాబాద్‌లో సింగరేణి బొగ్గు విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా బొగ్గు అవసరాలకు ఇకపై హైదరాబాద్ చుట్టుప్రక్కల పరిశ్రమల నిర్వాహకులు రామగుండం, కొత్తగూడెం వెళ్లాల్సిన పనిలేదు. రవాణాఖర్చుల భారం భారీగా తగ్గుతాయి. హైదరాబాద్ విక్రయ కేంద్రంలోనే బొగ్గు అందుబాటులోకి రావడంతో విక్రయాలు ఊహించని స్థాయిలో



పెరుగుతాయి. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా బొగ్గు తరలించేదుకు టన్నుకు 1600 రూపాయలు ఖర్చవుతుంది. రైలు మార్గం ద్వారా తరలించేందుకు టన్నును 500 రూపాయలు అవుతుంది.భారీ మొత్తంలో బొగ్గును హైదరాబాద్ విక్రయ కేంద్రానికి తరలించి, అక్కడ నుంచి నేరుగా అమ్మకాలు జరపడం ద్వారా డిమాండ్ పెరగడంతోపాటు సరఫరా సులభతరం అవుతుంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల పరిశ్రమలతోపాటు సమీపంలోని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రవాణా సదుపాయం ఎనీటైమ్ అందుబాటులో ఉంటుంది కాబట్టి విక్రయాలు ఊహించని ఊపందుకుంటాయి. ఇలా సింగరేణి చరిత్రలో గతంలో ఎన్నడూ లేనట్లుగా బహిరంగా మార్కెట్‌లో సింగరేణి బొగ్గు విక్రయాలు ప్రారంభించడం ద్వారా సింగరేణి సంస్థకు లాభాల పంట ఖాయమని యాజమాన్యం భావిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా విస్తరించిన వ్యాపారం ద్వారా వచ్చే లాభాల వల్ల సింగరేణి కార్మికులకు మేలు జరుగుతుందని, ఆర్దికంగా కార్మికులు బలోపేతం అయ్యేందుకు ఇది మంచి అవకాశం కావడంతో కార్మికుల నుంచి సైతం హర్షం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా బహిరంగ మార్కెట్‌లో బొగ్గు విక్రయం నిర్ణయం సరైనదే అయినప్పటికీ నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలిని భావించింది సింగరేణి యాజమాన్యం. ఈ నేపథ్యంలో నాణ్యత తక్కువగా ఉండే జీ 14, జీ 15 బొగ్గు సరఫరా నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నారు. క్వాలిటీ బొగ్గు జీ 13ను మాత్రమే బహిరంగ మార్కెట్ లోకి సరఫరా చేయాలని భావించారు. ఇలా టార్గెట్ హైదారాబాద్ ద్వారా ఊహించని స్దాయిలో బొగ్గు విక్రయాలు పెరుగుతాయని సింగరేణి సంస్ద పూర్తి నమ్మకంతో ఉంది. సాధ్యమైనంత వేగంగా తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు, బొగ్గు అమ్మకాలను ప్రారంభించడం ద్వారా బహిరంగ మార్కెట్ సింగరేణి సత్తా చాటేందుకు సిద్దమవుతోంది

# ఏడాదిన్నర పాలనలో అనేక మంత్రివర్గ సమావేశాలు నిర్వహించారు
# ప్రజా సమస్యలపై చర్చించకుండా.. కబుర్లు చెప్పుకుంటున్నారు

- క్యాబినెట్ లో రాజీవ్ యువ వికాసంపై నిర్ణయం తీసుకోవాలి
- లక్షల కోట్ల అవినీతి సొమ్ము కక్కించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు
- అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి.. అవినీతి పరులను జైల్లో పెడతామన్నారు ఏమైంది
- అవినీతిపై చర్యలు తీసుకోకుండా రేవంత్ రెడ్డికి ఎవరైనా అడ్డు పడుతున్నారా
- కాళేశ్వరం ప్రాజెక్టు దోచుకోవడానికే నిర్మించారు
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- కాళేశ్వరం ప్రాజెక్టు గుది బండగా మారింది
- కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ కోరాలి
- సిబిఐకి అప్పగించేందుకు ఎందుకు రేవంత్ రెడ్డి వెనకంజ వేస్తున్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం స్పష్టమవుతుంది
- విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది
- అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది
- కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాదిన్నర దాటినా ఎన్నికల హామీలను అమలు చేయరా?
- బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

హైదరాబాద్ వెలుతురు జూన్ 23:
కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడాదిన్నర దాటినా ఇచ్చిన హామీల అమలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. ఇవాల జరిగే క్యాబినెట్ మీటింగులో అయినా ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలనే దానిపై చర్చించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అంశంపై మంత్రులు, పిసిసి చీఫ్ పదేపదే మాట్లాడుతున్నారు. దీనిపై ప్రభుత్వం క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. మొన్న జూన్ రెండున ప్రారంభిస్తామన్న రాజీవ్ యువ వికాసం స్కీమును అమలు చేయాలి. నిరుద్యోగులకు మాటిచ్చిన రెండులక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి, మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.రెండున్నర వేల మహాలక్ష్మీ స్కీము, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, అన్నదాతలకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుకూలీలకు ఆత్మీయ భరోసా, పంటలు క్వింటాలుకు రూ.500బోనస్, అంబేద్కర్ అభయ హస్తం, ఇందిరమ్మ ఇళ్లు, ఆటోడ్రైవర్లకు ఏటా రూ.12 వేలు, చేయూత స్కీము కింద పెన్షన్ల పెంపు, విద్యార్థులకు రూ.ఐదు లక్షల విద్యాభరోసా కార్డు, ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం వంటి హామీలన్నీ అమలు చేసే ఆలోచన సర్కారుకు ఉన్నట్టు లేదు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా వీటి అమలుపై ప్రభుత్వం నుంచి సానుకూలత కనిపించడం లేదు. అందుకే ఈ క్యాబినెట్ భేటీలో చర్చించి వీటి అమలుపై కసరత్తు ప్రారంభించాలి.

### కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలి.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో, కామారెడ్డి బీసీ డిక్లరేషనులో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలను నిర్వహించే అంశంపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కులగణన నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 23శాతం నుంచి 42 శాతానికి పెంచి 23,973మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ అమలు చేస్తాం." అని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో మాటిచ్చింది. బీసీలకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులు ఈ ఏడాది మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందాయి. వీటిని అమలు చేయాల్సి బాధ్యత కాంగ్రెస్ సర్కారుదే. కేంద్రం ఆమోదించడం లేదు, బిజెపి సహకరించడం లేదనే సాకులు చెప్పి 42 శాతం రిజర్వేషన్లను ఎగ్గొట్టాలని చూస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మరి కాంగ్రెస్ మేనిఫెస్టోలో కేంద్రం అనుమతితో అమలు చేస్తామని చెప్పలేదు కదా. మరిపుడు కేంద్రం, బిజెపి ప్రస్తావన ఎందుకు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయకపోతే ఆ వర్గాలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెసును బొందపెట్టడం ఖాయం.

### పెంచిన బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామ పాలనా వ్యవస్థ గాడితప్పింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం కాక పేరుకుపోతున్నాయి. గ్రామపంచాయతీల్లో 16 నెలలుగా, మండలాలు, జిల్లా పరిషత్తుల్లో 11 నెలలుగా, మున్సిపాలిటీల్లో నాలుగు నెలలుగా పాలక వర్గాలు లేకపోవడంతో స్థానిక సమస్యలు పరిష్కారంకాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినందున, తక్షణమే పెంచిన రిజర్వేషన్లను అమలు చేస్తూ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా క్యాబినెటులో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

### ఇదే చివరి రైతు భరోసానా రైతు భరోసా బకాయిల మాటేంటి

ఏడాదిన్నర కాలంగా రైతులను నిలువునా దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్... కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరు గ్యారంటీల్లో రెండవది, రైతు భరోసా పథకం ... ఈ స్కీము కింద రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా రూ.15వేలు చొప్పున పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సాయం ఇస్తామని చెప్పారు. ఈ రైతు భరోసా స్కీము కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వలేమని, రూ.12వేలే ఇస్తామని ప్రభుత్వం గత జనవరిలో రిపబ్లిక్ డే రోజున ప్రకటించింది. కానీ గత రబీ సీజను, అంటే యాసంగిలో రైతు భరోసా స్కీము కింద మొత్తం 152 లక్షల ఎకరాలకు ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.9,120 కోట్లు రైతులకు పంపిణీ చేయాల్సి ఉన్నది. కానీ నాలుగు ఎకరాల లోపు, సుమారు 85 లక్షల ఎకరాలకు రూ. ఐదు వేల కోట్లు మాత్రమే జమ చేసారు. ఇంకా రైతులకు రూ.నాలుగు వేలకోట్లు పంపిణీ చేయాల్సి ఉన్నది.నాలుగు ఎకరాల లోపు మాత్రమే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ ఎగ్గొట్టారు. ఇపుడు స్థానిక సంస్థలకు ఎన్నికల నేపథ్యంలో తాజాగా ఈ ఖరీఫ్ సీజను అంటే వానాకాలం రైతు భరోసా ఇస్తున్నారు. అంటే ఓట్లు ఉంటనే రైతు భరోసా ఇస్తారా ... ఈ లెక్కన ఇదే చివరి రైతు భరోసా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

### రైతు కూలీలకు ఆత్మీయ భరోసా స్కీము ఎగ్గొట్టినట్టేనా?

రైతు కూలీలకు ఆర్థిక సాయం కోసం రూ.900 కోట్లు కేటాయిస్తున్నాం. మొత్తం 15 లక్షల మందికి సాయం అందిస్తామని గత ఏడాది డిసెంబరులోనే మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి ప్రకటించారు. ఏటా రూ.12వేలు ... రెండు దఫాలుగా ఆరు నెలలకోసారి రూ.ఆరు వేల చొప్పున రైతు కూలీల ఖాతాల్లో జమచేస్తామని రిపబ్లిక్ డే సందర్భంగా చెప్పారు. మరి ఐదు నెలలవుతున్నా ఆత్మీయ భరోసా స్కీము అమలు కావడం లేదు. 'వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు' ఇస్తామన్న ఆత్మీయ భరోసా స్కీము కింద లబ్ధిదారుల ఎంపిక ఏమైంది. ఎంత మంది కూలీలు ఉంటే ఎంత మందికి ప్రభుత్వం ఈ స్కీమును అమలు చేయాలనుకుంటోందో లేదో ఈ క్యాబినెటు మీటింగులో స్పష్టత ఇవ్వాలి.

### రైతులందరి రుణాలు మాఫీ కాలేదు మాఫీ అయింది 65 శాతానికే ఇంకా 35 శాతానికి మొండిచేయి

ప్రభుత్వం నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. ఈ లెక్కన ఇంకా 16.65 లక్షల మంది రైతులకు రూ.10,384 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉన్నది. లక్షల మంది రైతులకు రూ.వేల కోట్లు పెండింగ్‌లో ఉండగా రుణమాఫీ పూర్తయినట్టు ఎలా అవుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చివరి విడత రుణమాఫీ పూర్తి చేసినట్టు చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ చేయాల్సింది రూ.31వేల కోట్లు కాగా రూ.20 వేల 616 కోట్లు మాఫీ చేసి ... మొత్తం పూర్తయిందని ప్రకటించడం అన్నదాతలను మోసం చేయడమే.

### జూన్ 02న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇక పెండింగులో పడినట్టేనా

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 02న 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి చివరకు అమలు చేయకుండా తుస్సుమనిపించింది. తొలి విడత కింద రూ.లక్ష లోపు యూని ట్లను మంజూరు చేస్తామన్నారు కదా మరి ఏమైంది. ఎందుకు అమలు చేయలేదు. రాజీవ్ యువ వికాసం పథకానికి 16.23 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.కాంగ్రెస్ సర్కారు మాత్రం ఐదు లక్షల మందికే పథకాన్ని అమలు చేయాలనుకోవడం సరికాదు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా కాంగ్రెస్ నేతలు చెప్పిన ప్రకారమే జరుగుతోంది. ఇది పూర్తిగా కాంగ్రెస్ క్యాడరుకు డబ్బులు ఇచ్చే స్కీముగా మారుతోంది. లబ్ధిదారుల ఎంపికను కలెక్టర్లకే అప్పగించాలి. ఇంఛార్జీ మంత్రులకు అధికారమివ్వడం సరికాదు. ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని ఈ క్యాబినెటు భేటీలో ఖరారు చేయాలి.

### సిబిఐ విచారణ జరిపిస్తేనే బీఆర్ఎస్ స్కాములు రుజువవుతాయి.

### బీఆర్ఎస్ స్కాములపై రేవంత్ సర్కారు విచారణలన్నీ డూప్ ఫైట్లే

గత బీఆర్ఎస్ సర్కారు పాలనలో జరిగిన వివిధ కుంభకోణాలు, అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తిచే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలకు కేసిఆర్ గారి కుటుంబాన్ని వేయి సంవత్సరాలు జైల్లో పెట్టాల్సి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మరి ఏమైంది కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులపై ఒక్క కేసు కూడా ఎందుకని నమోదు చేయలేదు. వారిలో ఒక్కరిని కూడా ఒక్క రోజు కూడా జైల్లో పెట్టలేదు ఎందుకని, ఎవరు అడ్డుపడుతున్నారు. ఏంటీ మ్యాచ్ ఫిక్సింగ్. రాహుల్ గాంధీ గారు ఏమైనా అడ్డుపడుతున్నారా ... విద్యుత్ ఒప్పందాలపై జస్టిస్ మదన్ లోకూర్ కమిషన్ రిపోర్టును క్యాబినెటు ఆమోదించింది. మరి ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టడం లేదు. కాళేశ్వరంపై విజిలెన్స్ కమిషన్ రిపోర్టులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలేవీ. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై ప్రతిపక్షంలో ఉండగా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ ... ఇపుడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరయినా ఇంకా ఎందుకుని సిబిఐ విచారణ కోరడం లేదు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సిబిఐ విచారణ కోరకుండా కాంగ్రెస్ సర్కారు గులాబీ పార్టీతో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను వెలికితీసే చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కారుకు ఉంటే తక్షణమే కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి పోర్టల్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఈ-కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై సిబిఐ విచారణ కోరాలి.

### కాంగ్రెసును ఆదుకున్న మహిళలకు ఆర్థిక సాయం చేసే మహాలక్ష్మీ స్కీము అమలుకు క్యాబినెటు గైడ్ లైన్స్ రూపొందించాలి

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరు గ్యారంటీల్లో మొదటిది 1. మహాలక్ష్మీ పథకం ... ఇందులోనూ మొదటి హామీ ... మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం ... కాంగ్రెసును గెలిపించిందే మహిళలు ... అలాంటి మహిళలకు అభయ హస్తం ఇవ్వాల్సిన కాంగ్రెసు ఇపుడు మోసం చేస్తూ మొండిచెయ్యి ఇచ్చింది. తెలంగాణలో పేద మహిళల కోసం నెలకు రెండున్నర వేలు ఆర్థిక సహాయం చేయడానికి మహాలక్ష్మీ పథకం కింద ఏటా రూ.14 వేల కోట్లు అవసరమని అంచనా. మరి ఈ మహాలక్ష్మీ పథకం అమలుపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.

### చేయూత పెన్షను మొత్తాన్ని పెంచడంపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని ఆరో గ్యారంటీ ... చేయూత పథకం ... గత ప్రభుత్వం ఆసరా పేరుతో అమలు చేసిన సామాజిక పెన్షన్ల స్కీమును కాంగ్రెస్ సర్కారు ఇపుడు చేయూత పేరుతో అమలు చేస్తోంది. ఈ పథకం కింద బీఆర్ఎస్ సర్కారు నెలకు రూ.రెండు వేల చొప్పున పెన్షను ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఆ పింఛను మొత్తాన్ని రూ.నాలుగు వేలకు పెంచుతామని, వికలాంగులకు ఇస్తున్న నెలకు రూ.నాలుగు వేల మొత్తాన్ని రూ.ఆరు వేలకు పెంచుతామని అభయహస్తం ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుతున్నా, ఇప్పటికీ పెన్షను మొత్తం పెంపుపై కాంగ్రెస్ సర్కారు కసరత్తు చేయకపోవడం పేదలను మోసం చేయడమే. దీనిపై తక్షణమే క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా లబ్ధిదారుల ఎంపికకు గైడ్ లైన్స్ ఖరారు చేయాలి.

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తం హామీల్లోని నాలుగో గ్యారంటీ ... ఇందిరమ్మ ఇళ్లు ... ఈ పథకం కింద ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు 3,500 ఇండ్ల చొప్పున గత ఏడాది నాలుగున్నర లక్షల గృహాలను నిర్మిస్తామని ప్రభుత్వం 2024 బడ్జెట్ ప్రసంగంలో చెప్పి ఏడాది దాటింది. 2025 బడ్జెటను కూడా అసెంబ్లీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద ఇండ్లు లేనివారందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఒక్కో ఇంటికి రూ.ఐదు లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్ తొలి దశలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించి ఇస్తామని, రెండో దశలో స్థలం లేనివారికి స్థలం ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పింది. ఇందులో భాగంగా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తామని, రూ.ఐదు లక్షలను ఒకేసారి కాకుండా నాలుగు దశల్లో ఇస్తామని తెలిపింది. కానీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని (2024 మార్చి 11న) ప్రారంభించి ఏడాది దాటినా, తొలి విడతలో ఇవ్వాల్సిన 4.5 లక్షల ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారిలో కొందరు లబ్ధిదారులకు మొదటి, రెండో విడత వాయిదాల కింద సుమారు రూ.55 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మొత్తం 4.5 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు అవసరమవుతాయి. అందులో దాదాపు రూ.ఆరు వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయడం, నిధుల మంజూరుపై క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోవాలి. రేవంత్ సర్కారు తీరు చూస్తుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకం విషయంలో కేసిఆర్ ప్రభుత్వ బాటలోనే నడుస్తున్నట్టు కనిపిస్తోంది. కేసిఆర్ సర్కారు డబుల్ బ్రెడ్రమ్ ఇళ్లని ఊరించి పేదలను మోసం చేసింది. ఇపుడు రేవంత్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇళ్లంటూ దగా చేస్తుందనే అనుమానాలు రాకూడదంటే %ా% రేపు జరిగే క్యాబినెటు భేటీలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను పట్టణ, గ్రామీణ ప్రాంత పేదలకు ఎలా నిర్మించి ఇస్తారో, లబ్ధిదారుల ఎంపిక, నిదుల విడుదలపై స్పష్టత ఇవ్వాలి.

### మాజీ సర్పంచుల, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు ఏడాది దాటినా ఇంకా పెండింగులోనే 20 శాతం కమిషన్లు ఇస్తేనా బిల్లులా!

అసెంబ్లీకి ఎన్నికలు జరిగి బీఆర్ఎస్ సర్కారు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నరవుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసి 16 నెలలు దాటింది. అయినా మాజీ సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇంకా విడుదల కాలేదు. తాము చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఏడాదికి పైగా ఇబ్బందులు పడుతున్న మాజీ సర్పంచులు పలు సందర్భాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. తమ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డి గారిని, గవర్నరు గారిని కూడా కలిసి వినతి పత్రమిచ్చినప్పటికీ ఫలితం లేకపోవడం బాధాకరం. ఇరవై శాతం కమిషన్లు ఇస్తే తప్ప ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. బహుశా ఈ మాజీ సర్పంచులు 20 శాతం కమిషన్లు ఇచ్చుకోలేక పోవడం వల్లే బిల్లులు విడుదల కావడం లేదేమో అనే అనుమానాలున్నాయి. వెయ్యి కోట్లకు పైగా ఉన్న పెండింగు బిల్లులను క్లియర్ చేసేందుకు 20 శాతం కమిషన్ అంటే రూ.200 కోట్లు ముడుపులు చెల్లించాలేమో. రూ.వందల కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు కూడా పెండింగులో ఉన్నాయి. ఈ చిన్న కాంట్రాక్టర్ల, మాజీ సర్పంచుల బిల్లుల చెల్లింపు అంశంపై క్యాబినెటులో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

### కాలేజీలు మూతపడుతున్నా ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించరా ఈ స్కీమును ఎత్తేయాలని సర్కార్ యోచిస్తోందా?

విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు ఆటలాడుకోవడం సరికాదు. గత మూడేళ్లుగా ఫీజు ఎంబర్స్ మెంటును రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ప్రైవేటు కాలేజీలకు చెల్లించకపోవడం ఆ బకాయిలు ఇపుడు రూ. ఎనిమిది వేల కోట్లను దాటాయి. బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు సహకరించని కారణంగా డిగ్రీ, పీజీ వార్షికపరీక్షలు ఆలస్యంగా జరిగాయి. ఇపుడు అడ్మిషన్లు లేక ప్రైవేటుడిగ్రీ, పీజీ కాలేజీలు మూత పడే పరిస్థితి వచ్చింది. విద్యాశాఖను కూడా పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ సమస్యపై క్యాబినెటులో చర్చించి ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ఓ ఇంజనీరింగ్ కాలేజీ కోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో నిర్వహణ సాధ్యంకాక కాలేజీలు మూతపడుతున్నాయి. సమస్య తీవ్ర రూపం దాల్చిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో, అసలు ఫీజు రీఎంబర్స్ మెంట్ స్కీమును ఎత్తేసే ఆలోచనలో ఉన్నట్టు కాలేజీల యాజమన్యాలకు, పేరంట్సుకు అనుమానాలు తలెత్తుతున్నాయి. మరి ఫీజు రీఎంబర్స్ మెంటుపై ప్రభుత్వ వైఖరి ఎంటో, బకాయిలను చెల్లించకుండా పెండింగులో పెట్టడం వెనక మతలబేంటో క్యాబినెటు మీటింగులో అయినా స్పష్టత ఇవ్వాలి.

# కాళేశ్వరం విచారణలో విఫలం

- సిబిఐ విచారణకు కాంగ్రెస్ వెనకడుగు
- బిజెపి నేత ఎన్‌విఎస్ ప్రభాకర్ విమర్శలు

హైదరాబాద్,జూన్23( వెలుతురు):



కాళేశ్వరం అవినీతి నుంచి బయటపడేందుకు భారాస నేతలు అపసోపాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. దీనిపై విచారణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. సిబిఐ విచారణకు మాత్రం ఎందుకు అంగీకరించడం లేదన్నారు. అందుకే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస అవినీతిపై ఆయన మిడియాతో మాట్లాడారు. భారాస నేతలారా.. కాళేశ్వరం ఎంత డొల్ల ప్రాజెక్టో ఎన్డీఎస్‌ఏ నివేదిక చదివి తెలుసు కోవాలన్నారు. ఐఐటీలో చదువుకున్న అత్యుతన్న వేధావులు, నిపుణుల బృందం కాళేశ్వరం సందర్శించి లోపాలను ఎత్తిచూపిందన్నారు. 'కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, మొరాయించిన మోటార్లు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్డీఎస్ఏ స్పష్టంగా వెల్లడించింది. అయినా ఎన్డీఎస్ఏ నివేదికను భారాస నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నా. పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా భారాస నేతలు కారుకూతలు కూశారు. భారాస నేతల అవినీతిని భాజపా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరగాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు మర్చిపోయారా? అసెంబ్లీ లోపల, బయట కూడా సీఎం, మంత్రులు కాళేశ్వరం అవినీతిపై మాట్లాడారు కదా? పీసీ ఘోష్ కమిషన్ విచారణను నీరుగార్చేందుకు కుట్ర జరుగుతోంది. భారాస చేసిన తప్పులకు శిక్షణ అనుభవించక తప్పదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా'అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

# బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు

- రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం
- ఢిల్లీ కి వస్తాం. మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం
- సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం
- మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ




హైదరాబాద్ వెలుతురు జూన్ 23:
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గౌరవ్ గవర్నర్ కి పంపిన కవిత గారికి సూటి ప్రశ్న బిఆర్ఎస్ హయంలో బలహీన వర్గాల తరఫున గొంతెత్తి ఉంటే బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం ఢిల్లీ వస్తాం..మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం మీ తమ్ముడిగా రిక్వెస్ట్ చేస్తున్నా కృష్ణయ్య గారు మా నాయకుడు రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు కవిత గారు సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం పదేళ్ల లో బిఆర్ఎస్ బీసీలను పట్టించుకున్న పాపానపోలేదు కేసీఆర్ కావొచ్చు ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు కావొచ్చు ఎవరైనా సరే బీసీల కోసం మాతో కలిసి రండి బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది బలహీన వర్గాలను పట్టించుకోని కవితతో కూర్చొని మద్దతు గురుంచి కృష్ణయ్య గారు మాట్లాడటం సమంజసం కాదు బీసీ బిల్లుకి రాజకీయ రంగు పులమడం సబబు కాదు తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారు అన్నది క్లియర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గౌరవ్ గవర్నర్ కి పంపిన కవిత గారికి సూటి ప్రశ్న బిఆర్ ఎస్ హయంలో బలహీన వర్గాల తరఫున గొంతెత్తి ఉంటే బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం ఢిల్లీ వస్తాం..మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం మీ తమ్ముడిగా రిక్వెస్ట్ చేస్తున్నా కృష్ణయ్య గారు మా నాయకుడు రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు కవిత గారు సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం పదేళ్ల లో బిఆర్ఎస్ బీసీలను పట్టించుకున్న పాపానపోలేదు కేసీఆర్ కావొచ్చు ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు కావొచ్చు ఎవరైనా సరే బీసీల కోసం మాతో కలిసి రండి బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది బలహీన వర్గాలను పట్టించుకోని కవితతో కూర్చొని మద్దతు గురుంచి కృష్ణయ్య గారు మాట్లాడటం సమంజసం కాదు బీసీ బిల్లుకి రాజకీయ రంగు పులమడం సబబు కాదు తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారు అన్నది క్లియర్ బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని రిక్వెస్ట్ పదేళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడటం చేతకాని కవితకు ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడం విడ్డూరం

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

## ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి

### ప్రేక్షకులకు మణిరత్నం వినతి



భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.






# సితారే జమీన్ పర్.. ఓ మంచి సినిమా

## ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు

ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు. 'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది . మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.

# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం


టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ ఃూఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.




# చిత్ర పరిశ్రమకు ధైర్యాన్ని ఇచ్చినశేఖర్ కమ్ముల

## సక్సెస్ మీట్‌లో చిరంజీవి ప్రశంసలు

'ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం కష్టమైన ఈరోజుల్లో.. 'కుబేర' లాంటి కథా బలమున్న ఎమోషనల్ సినిమాతో చిత్ర పరిశ్రమకు గొప్ప ధైర్యాన్ని, భరోసాని అందించారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమే 'కుబేర'. ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. దీనికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నా మనసుకు హత్తుకున్న పాత్ర దేవానే. ఓ స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి భిన్నమైన పాత్రలు చేయగల ఒకే ఒక్క నటుడు భారతీయ చిత్రసీమలో ధనుష్ మాత్రమే. శేఖర్ కేవలం తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఒకవేళ ఇలాంటి పాత్రను నన్ను చేయమన్నా నా వల్ల అయ్యేది కాదేమో. ఈ దేవా పాత్రను ధనుష్ అంత సహజంగా ఇంకెవ్వరూ చేయలేరు. ఈ సినిమాతో ఆయన కచ్చితంగా మరో జాతీయ అవార్డు అందుకుంటారని నమ్ముతున్నా. శేఖర్ కమ్ముల ఈ 25ఏళ్లలో తాను అనుకున్న కథలు, పాత్రలతో పది లోపే చిత్రాలే చేశారు. కానీ, వాటినే ఒక్కో ఆణిముత్యంగా చేసుకుంటూ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సినిమాతో నాగార్జునకు ఓ కొత్త దారి తెరుచుకున్నట్లయింది. తనకి ఇక నుంచి ఇలాంటి వైవిధ్యభరితమైన పాత్రలు మరిన్ని వస్తాయి. నేను కూడా తన పంథాలోనే సమంగా ముందుకొచ్చేస్తానని నమ్ముతున్నా. ఈ సినిమాతో రష్మిక నేషనల్ క్రష్ నుంచి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయింది. నటుడు ధనుష్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఆ మహాదేవుడు ఇచ్చిన సినిమా. యాక్షన్ చిత్రాలకు తప్ప ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదనే అపోహను ఈ 'కుబేర'తో పటాపంచలు చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అన్నారు. 'ఈ చిత్రానికి ప్రేక్షకులు తమ మదిలో గొప్ప స్థానమిచ్చారు. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయడానికి నాకు కావాల్సినంత ధైర్యాన్నిచ్చారు' అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. 'ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. ఇందులో నేను, ధనుష్, రష్మిక.. ప్రతి ఒక్కరం పాత్రలమే' అన్నారు హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో రష్మిక, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వి నారంగ్, దేవిశ్రీ ప్రసాద్, తోట తరణి, నికేత్ బొమ్మి, చైతన్య పింగళి, భాస్కర భట్ల, నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటిటికి నేను కూడా సిద్దమే

## నాగ్ నాకు స్ఫూర్తి అంటూ చిరు కామెంట్స్

తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తిన్నిస్తుంటారని చెప్పారు. 'నాగార్జున ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏం జరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఓకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్‌లు తీసుకొని వచ్చేయకండి' అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్ట్‌లకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.


# డ్రగ్స్ కేసులో సినీ హీరో శ్రీరామ్ అరెస్ట్

కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది. వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు. ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. 'రోజా పూలు' సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే 'హరికథ' అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే



ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వ నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.

# యువతను మోసం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

- హామీల అమలులో పూర్తిగా విఫలం
- యువతపోరు కార్యక్రమంలో వైకాపా సీనియర్ల విమర్శలు



**శ్రీకాకుళం ,జూన్23( వెలుతురు):**

కూటమి ప్రభుత్వం యవతకు మోసం చేస్తోందని, కూటమి హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వైకాపా నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ వరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'యువత పోరు' కార్యక్రమానికి యువత భారీగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఎందరో ఉద్యోగులను తొలగించారని, వారందరినీ వెంటనే పునర్నియామకం చేయాలి. తమ హామీలలో 70 శాతం అయినా నెరవేర్చారా..? అంటూ ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ.. కూటమి నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది. 20 లక్షల ఉద్యోగాల ప్రకటన, నిరుద్యోగ భృతి వాగ్దానం అన్ని పూర్తిగా వర్ణనాతీతంగా మోసం. ఫీజు రీయింబర్స్మెంట్ లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఎన్నికల హామీలు నెరవేర్చే వ్యక్తి కాదని చరిత్రే చెప్పుతోందన్నారు. అలాగే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. యువతను చంద్రబాబు ఘోరంగా మోసం చేశారు. రాష్ట్రంలో వికృత రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి పర్యటనను తప్పుదోవ పట్టించేందుకు అవాస్తవ ప్రచారం జరుగుతోంది. జగన్ టూర్ అనూహ్యంగా జరిగిందన్న పేరుతో పోలీసుల చేత ఆంక్షలు విధించి, ప్రజల మద్దతును అడ్డుకున్నారు. ఈ చర్యలన్నీ ముందుగా పథకం ప్రకారం రూపొందించిన కుట్ర అన్నారు. జగన్ పై వచ్చిన వీడియోలను టీడీపీ ఐటీ సెల్ తయారు చేసిన క్రియేటెడ్ వీడియోలుగా అభివర్ణించారు. జి? భద్రత కలిగిన నాయకుడికి కనీసం ఎస్కార్ట్ లేకపోవడం, రెండు భిన్నమైన వీడియోల్లో సింగయ్యను ఆటోలో, మరొక వీడియోలో 108లో చూపించడమే దుష్ప్రచారానికి నిదర్శనం. ఇది జగన్ను బంధించేందుకు చేస్తున్న రాజకీయ కుట్ర మాత్రమే అని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం యోగా పేరుతో వందల కోట్ల వ్యయాన్ని సమర్థించుకుంటూనే, గతంలో 400 కోట్లతో ప్రభుత్వ భవనాలు కట్టడాన్ని దుబారాగా విమర్శించడాన్ని విడ్డూరంగా అభివర్ణించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు వచ్చింది. గ్రామాలకే వెళ్లే ప్రతినిధులను ప్రశ్నించినా తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వానికి సమయం దగ్గర పడుతోంది అంటూ హెచ్చరించారు.

# ఒలంపిక్స్‌లో మన సత్తా చాటాలి

- ఒలంపిక్ డే వేడుకల్లో జయేశ్ రంజన్

**హైదరాబాద్, జూన్23( వెలుతురు):**

ఒలింపిక్స్‌లో మన ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని తెలంగాణ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఒలింపిక్స్‌లో తమ సత్తా చాటుతున్నాయన్నారు. ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం శుభవార్త చెబుతుందని చెప్పారు. ప్రభుత్వం త్వరలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న కొత్త క్రీడా పాలసీకి ఆమోదం తెలపనుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా క్రీడా పాలసీని తీసుకు వస్తోందన్నారు. దీని తర్వాత క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. గత ప్రభుత్వంలో చాలామందికి న్యాయం జరగలేదన్నారు. వారికి త్వరలో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జివాంజీ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి ముమ్మాటికీ నిజం

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసంగ్ విమర్శలు

**హైదరాబాద్, జూన్23( వెలుతురు):**



కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ మండిపడ్డారు. బండి సంజయ్‌పై భారాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని వ్యాఖ్యానించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం. ఈ ప్రాజెక్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలకే మేమూ కట్టుబడి ఉంటాం అన్నారు. భారాస నేతల వైఖరి చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే' అన్నట్లుగా ఉంది. ప్రధాని మోదీ చెప్పినట్లు భారాస కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంది. ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రూ. 8వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో రూ. 1.20లక్షల కోట్లకు పెంచలేదా?ఆనాడు కేసీఆర్ స్వయం ప్రకటిత ఇంజినీరు అవతారం ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. ఆయన కుమారుడు ఎన్‌డీఎస్ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తిస్తున్నారని రాజాసింగ్ విమర్శించారు.

# కేబినేట్‌లో కుర్మలకు స్థానం కల్పించాలి

- గాంధీభవన్ ముందు గొర్రెకాపరుల నిరసన

**హైదరాబాద్, జూన్23( వెలుతురు):**

తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్, పీసీసీ కార్యవర్గంలో కుర్మ, యాదవ సామాజిక వర్గాలకు స్థానం కల్పించాలని కోరుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం వినూత్న నిరసన చేపట్టింది. గొర్రెల కాపరులు లారీలో గొర్రెలు, మేకలతో గాంధీభవన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. సంక్షేమ సంఘం నేత శ్రీహరి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసే వరకు తమ నిరసన కొనసాగుతుందని నేతలు తెలిపారు. పోలీసులు ఉన్నా గాంధీభవన్‌లోకి లారీ రావడంపై పలువురు కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘ విద్రోహశక్తులు వస్తే పరిస్థితి ఏంటని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# చెదరిపోతున్న ప్రజల ఇంటికల

- ప్రభుత్వ విధానాలతో ఖరీదైన వస్తువుగా ఇల్లు
- జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు

**హైదరాబాద్, జూన్23( వెలుతురు):**



దేశంలో నిర్మాణరంగం ఖరీదైనదిగా మారుతోంది. ఇనుము, సిమెంట్, ఇసుకల ధరలు పెరగడం, అందుకు తగ్గట్లుగా భూమి, కూలీ రేట్లు కూడా అమాంతంగా పెరగడంతో నిర్మాణ రంగం కుదేలవుతోంది. సొంతంగా ఇంటిని కట్టుకోవాలన్న కల చెదరుతోంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జీఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు. అందుకే ప్రభుత్వం అందించే ఇంటికోసం పేదలు ఎదురు చూస్తున్నారు. చివరకు వారిచ్చే చిన్ని ఇంటి కోసం ఆశపడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదిన్నరగా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్థితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జీఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణ ల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

# ఎన్‌డిఎలో పట్టు పెంచుకుంటున్న టిడిపి

- టిడిపి పట్టుదలతో గట్టెక్కుతున్న పథకాలు
- ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నించే ఛాన్స్


**అమరావతి, జూన్23( వెలుతురు):**



ఈ యేడాది జూన్ 12తో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. ఎన్‌డిఎకు ప్రధాన మద్దతుదారు కావడంతో టిడిపికి మళ్లీ కాలం కలసి వచ్చింది. ఇప్పటికే అనేక రకాలుగా మోడీ చంద్రబాబుకు లొంగినట్లుగా ఉన్నారు. లోకేశ్ వెళ్లినా ఢిల్లీలో మంచి ఆదరణ లభిస్తోంది. విశాఖ స్టీల్, విశ్వాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, బనకచర్ల...ఇలా ఒక్కో పథకం గట్టెక్కుతోంది. నిధులు రాబడుతున్నారు. చివరకు విశాఖలో అంతర్జాతీయ యోగా నిర్వహిస్తే మోడీ రాక తప్పలేదు. ఇదో రకంగా ఎపికి బాగా కలసి వచ్చిందనే చెప్పాలి. ఇదే క్రమంలో దివంతంగా ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రకటించడం లోనూ చంద్రబాబు కృషి చేయాలన్న డిమాండ్ వస్తోంది. ఇదే సరైన సమయమని, అంటున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతరం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పంద్రాగస్ట్ నాటికి భారతరత్న పేర్లు ప్రకటిస్తారన్న ప్రచారం ఉంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌కు భారతరత్న లభించేలా టిడిపి పట్టుబట్టే అవకాశం లేకపోలేదు.

# ఇరాన్ ప్రతీకారం షురూ...

**న్యూఢిల్లీ, జూన్23( వెలుతురు):**




ఇరాన్ పలు దేశాలకు షాకిస్తూ హర్మూజ్ జలసంధి మూసివేతకు నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ తో ఉద్రిక్తతల సమయంలో అనవసరంగా అమెరికా జోక్యం చేసుకుంది. ఇరాన్ లోని మూడు అణుస్త్రావరాలపై అమెరికా బీ2 స్పిరిట్ బాంబులతో దాడులు చేసింది. దాంతో ప్రపంచ మార్కెట్ కు ఎంతో కీలకమైన హర్మూజ్ జలసందని మూసివేతకు ఇరాన్ పార్లమెంటు నిర్ణయం తీసుకుంది. ఇరాన్ పార్లమెంటు జల సంధి మూసివేతకు ఆమోదం తెలిపినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఇజ్రాయెల్ తో తమ ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకోవడంతో, ఇతర దేశాల మద్దతు కూడగట్టేందుకు ఇరాన్ పార్లమెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ ఈ నిర్ణయాన్ని ఎప్పుడు అమలు చేస్తుందా అని పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ జలమార్గంలో షిప్పింగ్ లేన్లు చాలా ఇరుకైనవి. ప్రతి దిశలో కేవలం 3 కి.మీ వెడల్పు మాత్రమే ఉంటాయి. అందువల్ల హర్మూజ్ జలసంధిపై తరచుగా మూసివేస్తామనే ప్రకటనలు వస్తుంటాయి. ఇరాన్, అరేబియా సముద్రంలో ముసాండం ద్వీపకల్పం మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జల సంధి హర్మూజ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే ముడి చమురులో 20 శాతం రవాణా అవుతుంది. ఈ జలసంది ద్వారా పలు దేశాలకు 2 కోట్ల బ్యారెళ్ల చమురు సరఫరా అవుతుంది.ఖతార్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్ నుండి వచ్చే చమురు ఎగుమతుల్లో ఎక్కువ భాగం ఈ ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. గతంలో పశ్చిమ దేశాలు ప్రధానంగా అమెరికా, యూరప్ - పర్షియన్ గల్ఫ్ ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇరాన్ పార్లమెంట్ తాజా నిర్ణయంతో చైనా, భారత్ లాంటి ఆసియా దేశాలు ఈ మూసివేత కారణంగా ఇబ్బందులు ఎదుర్కోనున్నాయి. భారతదేశానికి హర్మూజ్ జలసంధి చాలా ముఖ్యమైనది. మన దేశం దిగుమతి చేసుకుంటున్న మొత్తం దిగుమతి 5.5 మిలియన్ బ్యారెళ్లలో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు హర్మూజ్ జలసంధి ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. ఇదే సమయంలో భారత్ ప్రత్యామ్నాయ మార్గాలపై ఫోకస్ చేయనుందని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. రష్యా చమురు సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా ప్రవహించే హార్మూజ్ జలసంధి ద్వారా వేరు చేయబడి ఉంటాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సరఫరా మార్గం మూసివేయడంతో చమురు ధరలపై ప్రభావాన్ని చూపుతాయి. తాజా పరిణామాలు గమనిస్తే చమురు ధరలు బ్యారెల్‌కు $80కి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్ 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ప్రపంచ దేశాలకు ఈ జలసంధి ద్వారా 20 శాతం ముడి చమురు సరఫరా కాగా, భారత్ దిగుమతి చేసుకునే వాటాలో నలభై శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. ప్రపంచ మార్కెట్ లో ఇది ప్రతికూల ప్రభావం చూపనుంది.

టెన్షన్ లేదన్న మంత్రి

భారత్ ఇంధన సరఫరా స్థిరంగా, సరిపడా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి పౌరులకు హామీ ఇచ్చారు. కీలకమైన ప్రపంచ చమురు షిప్పింగ్ మార్గమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసే చర్యను ప్రకటించిన తర్వాత పూరి ఈ ప్రకటన చేశారు. రెండు వారాలుగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితిని నిశితంగా భారత్ గమనిస్తోంది. ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. X లో పెట్టిన ఒక పోస్ట్‌లో పూరి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా సరఫరాలను వైవిధ్యపరిచాం. సరఫరాలలో ఎక్కువ భాగం ఇప్పుడు హార్మూజ్ జలసంధి ద్వారా రావడం లేదు" అని పూరి X లో రాశారు."చమురు మార్కెటింగ్ కంపెనీలకు వారాలకు సరిపడా సరఫరాలు ఉన్నాయి. అనేక మార్గాల నుంచి ఇంధన సరఫరాలు అవుతోంది. మా పౌరులకు ఇంధన కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని ఆయన అన్నారు.ఆదివారం అణు స్థావరాలు - ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై అమెరికా వైమానిక దాడుల తర్వాత హార్మూజ్ జలసంధి మూసివేయడానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదించింది. హార్మూజ్ జలసంధి, మధ్యప్రాచ్యం నుంచి వచ్చే చమురుకు ముఖ్యమైన రవాణా మార్గం. భారతదేశం మొత్తం దిగుమతి చేసుకునే 5.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురులో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల (bpd) ఈ మార్గం ద్వారా రవాణా అవుతుంది. అయితే, భారత్ భిన్నమైన వనరులు కలిగి ఉంది. రష్యన్ చమురు హోర్మూజ్ జలసంధి నుంచి కాకుండా సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తోంది. అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికన్ ప్రవాహాలు కూడా బ్యాకప్ ఆప్షన్‌లుగా ఉన్నాయి. చమురు సంస్థలు సరిపడా సరఫరా కలిగి ఉంటూనే ఇంధన సరఫరాను పొందుతున్నాయి. జలసంధి మూసివేయడం వల్ల ప్రపంచంలోని చమురులో 20%-25%, ప్రపంచ LNG వాణిజ్యంలో 30% ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని వలన చమురు ధరలు బ్యారెల్‌కు $200-$300 వరకు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో 45 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవలి ఉద్రిక్తతలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలు, దౌత్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com